సాక్షి 24|7
మంచిర్యాల
సోమవారం 1-1-2018

అనుమానం పెనుభూతమై..

- భార్య, కుమారుడిని చంపిన భర్త
- పరారీలో నిందితుడు

- వివరాలు 3లో▸

నకిలీ కరెన్సీ దందా



నకిలీ రూ.వంద నోటు

- మార్కెట్‌లో రూ.100 నోట్ల చెలామణి
- బ్యాంకులకు చేరని నోట్లు
- నష్టపోతున్న సామాన్య ప్రజలు



బెల్లంపల్లిలోని షంషీర్‌నగర్ బస్తీకి చెందిన ఎస్.విజయ్ వారం రోజుల క్రితం తన తండ్రి వద్ద రూ.500 నోటు తీసుకుని కొన్ని సరుకులు కొనుగోలు చేశాడు. సదరు వ్యాపారి రూ.వంద నోట్లతో కూడిన చిల్లర ఇచ్చాడు. విజయ్ మార్కెట్‌లో మహిళ వద్ద కూరగాయలు కొనుగోలు చేసి రూ.వంద నోటును ఇవ్వగా.. ఆమె నోటును పరిశీలించి నకిలీదిగా గుర్తించింది.



బెల్లంపల్లిలోని పాత బస్టాండ్ ఏరియాకు చెందిన చిరు వ్యాపారి కిషోర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి సరుకులు కొనుగోలు చేసి రూ.100 నకిలీ నోటు ఇచ్చాడు. దుకాణంలో రద్దీ ఎక్కువగా ఉండడంతో నోటును గుర్తించలేకపోయాడు. మరో వ్యక్తికి చిల్లర ఇచ్చే క్రమంలో ఆ నోటు నకిలీదిగా గుర్తించాడు.

బెల్లంపల్లి: ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న సంఘటనలతో మంచిర్యాల జిల్లాలో నకిలీ కరెన్సీ నోట్ల చెలామణికి మళ్లీ తెరలేచినట్లు తెలుస్తోంది. కొందరు ముఠాగా ఏర్పడి దుకాణాలు రద్దీగా ఉన్న సమయంలో చెలామణి చేస్తున్నట్లు తెలుస్తోంది. రూ.100 నకిలీ కరెన్సీ నోట్లు ఎక్కడికక్కడ బయట పడుతుండడంతో సామాన్యులను బెంబేలెత్తిస్తోంది. జిల్లాలోని బెల్లంపల్లి, మందమర్రి, తాండూర్ పారిశ్రామిక ప్రాంతాలు, చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో నకిలీ నోట్లు జోరుగా చెలామణి అవుతున్నాయి. కొన్నేళ్ల క్రితం సాగిన ఈ దందా తాజాగా మళ్లీ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఏడాది క్రితం కేంద్రం రూ.500, రూ.1000 విలువ కలిగిన పెద్ద నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ప్రజలకు కొన్నాళ్లు కరెన్సీ కష్టాలు ఏర్పడ్డాయి. ఆ క్రమంలోనే రూ.100 విలువ కలిగిన నకిలీ కరెన్సీని కొందరు మార్కెట్‌లో చెలామణికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. రూ.100 నోటును ప్రభుత్వం రద్దు చేయకపోవడం, ఆ ప్రతికూల పరిస్థితుల్లో అసలు నోటు దొరకడమే అతికష్టంగా మారడంతో నోట్లు చెలమణి చేస్తున్న ముఠా తేలికగా అంటగడుతున్నట్లు తెలుస్తోంది.

పరిశీలన లేక..

నకిలీ వంద రూపాయల నోట్లు - మిగతా 2లో▸



మంచిర్యాలలో సంబరాల్లో విద్యార్థినులు

‘కొత్త’ సంబురం

- 2017కు బైబై.. 2018కి ఘన స్వాగతం
- జిల్లాలో అంబరాన్నంటిన వేడుకలు
- కేక్‌లు కట్ చేసి.. టపాసులు పేల్చి స్వాగతం
- మందుబాబులపై పోలీసుల కొరడా..
- మంచిర్యాలలో 50 కేసులు.. అదుపులో 27 మంది..

మంచిర్యాలక్రైం: ఎన్నో తీపిగురుతులు.. మరెన్నో అనుభవాలను పంచిన 2017వ సంవత్సరం బైబై చెప్పింది. తీపిగురుతులను పదిలం చేసుకుంటూ.. అనుభవాలు నేర్పిన పాఠంతో భవిష్యత్‌లో ముందుకు సాగాలంటూ 2018వ సంవత్సరం వచ్చేసింది. కొత్త సంవత్సరంలో కొంగొత్త లక్ష్యాలు.. ఆశయాలతో ముందడుగు వేసేందుకు అంతా సిద్ధమైంది. ఆదివారం జిల్లాలో నూతన సంవత్సర వేడుకల సంబరం అంబరాన్నంటింది. ఆటపాటలతో ఊరూవాడా హోరెత్తింది. ప్రజలు, యువతీ, యువకులు కేక్ కట్ చేసి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. మరో వైపు జిల్లా వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఒక్క మంచిర్యాల పట్టణంలోనే మందుబాబులపై 50 డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేసిన పోలీసులు.. 27 మందిని అదుపులోకి తీసుకున్నారు.



మంచిర్యాలలో పోలీసుల తనిఖీ

7లో▸

మినీ FOCUS పట్టాలెక్కని పల్లె ప్రగతి

సాగుకు ‘పవర్’ ఫుల్



వరి సాగుకు సిద్ధం చేస్తున్న పొలం

- అర్ధరాత్రి నుంచి 24 గంటల కరెంటు సరఫరా ప్రారంభం
- జిల్లాలో 33,559 వ్యవసాయరంగ విద్యుత్ కనెక్షన్లు
- 20 నుంచి 25 మిలియన్ యూనిట్ల వినియోగం
- యాసంగి సాగుకు ఎంతో మేలంటున్న రైతులు

మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లాలో వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాను ఆదివారం అర్ధరాత్రి నుంచి అధికారులు ప్రారంభించారు. గత నంవబర్‌లో ట్రయల్‌రన్ నిర్వహించిన అధికారులు 24 గంటల కరెంటు సరఫరా సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. డిసెంబర్ 28వ తేదీ నుంచి ట్రయల్ నిర్వహిస్తున్నారు. కొత్త సంవత్సరం నుంచి - మిగతా 2లో▸

నకిలీ కరెన్సీ దందా

▶మొదటిపేజీ తరువాయి

ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. కూరగాయల మార్కెట్, కిరాణ షాపులు, ఆటో డ్రైవర్లు, ఇతర చిరు వ్యాపారుల చేతుల్లోకి నకిలీ నోట్లు వచ్చి చేరుతున్నాయి. ఒకరి నుంచి ఒకరికి నకిలీ నోట్లు తెలియకుండానే చేతులు మారుతున్నాయి. వాస్తవానికి రూ.500, రూ.2000 నోట్లను మాత్రమే ప్రతి ఒక్కరూ నిశితంగా పరిశీలించి తీసుకుంటున్నారు. రూ.100 నోటు కావడంతో అంతగా ఎవరూ కూడా పరీక్షగా చూడకుండానే తీసుకుంటున్నారు. ఈ పరిశీలించని తీరే నకిలీ నోట్ల దందా సాగిస్తున్న ముఠాకు అనుకూలంగా మారింది.

సామాన్యులు, చిరు వ్యాపారులు లక్ష్యంగా..

గతంలో ముఠా సభ్యులు ఏమాత్రం కష్టపడకుండా, మరెవరికి అనుమానం రానీయకుండా తేలికగా నకిలీ నోట్లను చెలామణి చేయగలిగారు. నేటికీ ఆ తీరుగానే వ్యవహరిస్తున్నారు. ఆటోలో ఎక్కి చిల్లర లేదని రూ.100 నోటు ఇవ్వడం, కూరగాయలు కొనుగోలు చేసి అంటగట్టడం, సినిమా థియేటర్‌కు వెళ్లి, కిరాణా షాపుల్లో, బేకరీల్లో, తోపుడుబండ్లపై బజ్జీలు, పండ్లు, బట్టలు తదితర వస్తువులను అమ్ముకునే చిరు వ్యాపారులకు నకిలీ నోట్లను అందిస్తున్నారు. వారసంత, మేకల అంగళ్లలో కూడా నకిలీ వంద రూపాయల నోట్లను అంటగట్టినట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో నెలవారీగా వసూలు చేసే డిష్ బిల్లుల్లోనూ నకిలీ వంద నోట్లు దర్శనమిస్తున్నాయంటే ఎంత క్షేత్రస్థాయికి నకిలీ నోట్లు చేరాయో తెలుస్తోంది.

బ్యాంకులకు వెళ్లకపోవడం వల్ల..

రూ.100 నోట్లు చాలావరకు బ్యాంకుకు వెళ్లడం లేదు. బయటనే సర్దుబాటు అవుతున్నాయి. పెద్దనోట్ల కన్నా ప్రస్తుతం ప్రతి ఒక్కరి జేబులో రూ.100 నోట్లే ఉంటున్నాయి. ఏ సరుకు కొన్నా తేలికగా చిల్లర దొరుకుతుందనే భావనతో వంద రూపాయల నోట్లను దగ్గర ఉంచుకుంటున్నారు. ఈ కారణంగా బ్యాంకులకు అతిస్వల్ప సంఖ్యలో వంద రూపాయల నోట్లు వెళ్తున్నాయి. దీంతో నకిలీ వంద రూపాయల నోట్లు వస్తున్నట్లు ప్రచారం జరగడం లేదు. ఈ విధానం కూడా నకిలీ నోట్ల చెలామణి దారులకు బాగా కలిసివచ్చినట్లయింది. కొందరు వ్యాపారుల చేతుల్లోకి ఏదో తీరుగా నకిలీ నోటు చేరినా ఆ నోటును పరీక్షించి చించివేయడం మినహా పోలీసుల దృష్టికి తీసుకెళ్లడం లేదు. మరికొందరు నకిలీ నోట్లను ఆలస్యంగా గుర్తించి, ఆ అపనింద తమకెక్కడా అంటుకుంటుందోనని ఎవరికి వారు మిన్నకుండిపోతున్నారు. నకిలీ వంద రూపాయల నోటే కదా అని తేలికగా కొట్టిపారేయడానికి వీలు లేదు. చిల్లర నోట్ల మాటున ఇప్పటికే లక్షల్లో మార్పిడి చేసినట్లు తెలుస్తోంది. పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి నకిలీ నోట్ల రాకెట్ దందాను అరికట్టి సామాన్యులకు విముక్తి కలిగించాలని పలువురు కోరుతున్నారు.

సాగుకు 'పవర్' ఫుల్

▶మొదటిపేజీ తరువాయి

కోతలు లేకుండా సరఫరా చేస్తున్నారు. జిల్లాలో వ్యవసాయ రంగ విద్యుత్ కనెక్షన్లు 33,559 ఉన్నాయి. ప్రస్తుతం 20 నుంచి 25 మిలియన్ యూనిట్ల వినియోగం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో యాసంగి సాగు ప్రారంభమైన నేపథ్యంలో నిరంతర కరెంటు సరఫరా ఎంతో ఉపయోగమని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ పంట దిగుబడులు ఆలస్యమైనందున యాసంగిలో నారు పోసుకున్నవారు వరినాట్లకు సిద్ధమవుతున్నారు. విద్యుత్ మోటార్ల ద్వారా పొలాల్లో నీరు పారిస్తున్నారు. జిల్లాలో గత ఏడాది 18 వేల హెక్టార్లలో యాసంగి సాగు కాగా ఈ ఏడాది 19 వేల వరకు ఉంటుందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. 24 గంటల కరెంటు సరఫరాతో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. డిసెంబర్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జిల్లాలో 5300 ఆటోస్టార్టర్లను అధికారులు తొలిగించారు.

జిల్లాలో సబ్‌డివిజన్ల వారీగా విద్యుత్ కనెక్షన్లు

సబ్‌డివిజన్	కనెక్షన్లు
మంచిర్యాల	3,435
చెన్నూర్	0,377
లక్సెట్టిపేట	16,529
బెల్లంపల్లి (డివిజన్)	3,218
మొత్తం	33,559

యాసంగిలో ఎంతో మేలు

జిల్లాలో యాసంగి సీజన్ డిసెంబర్ నుంచి మార్చి మొదటి వారం వరకు విద్యుత్ మోటార్ల వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఈ మూడు నెలల సమయంలో 22 నుంచి 25 మిలియన్ యూనిట్ల వినియోగం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. 24 గంటల విద్యుత్‌తో ఈ సీజన్లో రైతులు ఎక్కువగా వరి, కూరగాయల పంటలే అధికంగా సాగు చేసుకోనున్నారు. వరి పంట దిగుబడి వచ్చేవరకు నీరు అవసరం ఉంటుంది. ఎక్కువగా లక్సెట్టిపేట, చెన్నూర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోనే విద్యుత్ కనెక్షన్లు ఎక్కువగా ఉన్నాయి. గోదావరి పరీవాహక ప్రాంతం ఉండడంతో మోటార్ల ద్వారా వరి సాగు ఎక్కువగా చేస్తున్నారు. మంచిర్యాల సబ్‌డివిజన్, బెల్లంపలి డివిజన్ పరిధిలో బోర్‌మోటార్ల ద్వారా వరి సాగుతోపాటు ఇతర కూరగాయల సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో గతంలో కంటే ఇటీవల విద్యుత్ కనెక్షన్లు రెట్టింపు అయ్యాయి. గత ఏడాది భారీ వర్షాలు కురవడంతో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో గత ఏడాది వరి ఊహించిన దానికంటే ఎక్కువగా సాగైంది. 1.45 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా వరి సాగు, దిగుబడి వచ్చింది. ఈ ఏడాది భూగర్భ జలాలు అనుకులంగా ఉండడంతోపాటు 24 గంటల విద్యుత్ సరఫరా చేయనుండంతో రైతులు సాగు విస్తీర్ణం మరింత పెంచే అవకాశం ఉంది. దీంతో విద్యుత్ వినియోగం గత ఏడాది కంటే రెండింతలు పెరిగే అవకాశం ఉంది.

పగటి పూట 12 గంటలు ఇచ్చినా చాలు

యాసంగిలో మూడెకరాల్లో వరి సాగు చేసుకుంటున్నాను. కరెంటు కోతలు లేకుండా ఇస్తున్నారు. పంటకు నీటితడులు పెట్టేందుకు పగటి పూట 12 గంటల కరెంటు సరిపోతుంది. పొలం బీడు పోకుండా రెండు పంటలు తీసుకునేందుకు కరెంటు సరఫరా ఎంతో మేలు జరుగుతుంది.

- కొట్టే సతీష్, నర్సింగపూర్, హాజీపూర్

ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరించాలి

- మావన హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోయిన్

కాగజ్‌నగర్: అత్యంత వెనుకబడిన కుమురం భీం జిల్లాలో నెట్(ఆన్‌లైన్) సేవలను తక్షణమే పునరుద్ధరించాలని మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ మోయిన్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో అధికారులు నెట్ సేవలను నిలిపివేయడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆసరా పెన్షన్ల కోసం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పడరాని కష్టాలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని మారుమూల ప్రాంతమైన సిర్పూర్(యు), బెజ్జూర్, తిర్యాణి వంటి మండలాల ప్రజల సమస్యలు రెట్టింపయ్యాయని, ప్రస్తుతం అన్ని పనులు ఆన్‌లైన్ ద్వారానే కొనసాగుతున్న తరుణంలో అధికారులు నెట్ సేవలను బంద్ చేయడం సమంజసం కాదన్నారు. నెట్ సేవలు పునరుద్ధరించకుంటే ప్రజలతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

అనుమానం పెనుభూతమై..

- భార్య, కుమారుడిని హత్య చేసిన భర్త
- అనుమానం, కుటుంబ కలహాలే కారణం
- పరారీలో నిందితుడు


హత్యకు గురైన బాలమ్మ, వివేక్ మృతదేహాలు


బాలమ్మ (ఫైల్)


నిందితుడు శ్రీనివాస్ (ఫైల్)

నస్పూర్(మంచిర్యాల): మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలంలోని సీసీసీలో ఆదివారం ఉదయం కట్టుకున్న భార్య, కన్న కుమారుడిని కత్తితో గొంతుకోసి హత్య చేసిన సంఘటన పలువురిని దిగ్భ్రాంతికి గురిచేసింది. భార్యపై అనుమానం, కుటుంబ కలహాలతో సంపంగి శ్రీనివాస్ తన భార్య బాలమ్మ (19), వివేక్ (5నెలలు)లను కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. సీసీసీలోని విద్యానగర్‌లో బండలు కొడుతూ జీవిస్తున్న (ఒడ్డెరులు) ఆలకుంట పీరక్క మొదటి కుమార్తె బాలమ్మకు ఏడాదిక్రితం హుజురాబాద్ సమీపంలోని రంగాపురం కొత్తపల్లి గ్రామానికి చెందిన సంపంగి శ్రీనివాస్‌తో వివాహం చేశారు. భార్యపై అనుమానం పెంచుకున్న శ్రీనివాస్ నిత్యం మద్యంసేవించి ఇంట్లో తరచూ గొడవ పడుతుండేవాడు. గర్భిణిగా ఉన్న బాలమ్మను ఆమె తల్లి ఆరు నెలల క్రితం ప్రసవం కోసం పుట్టింటికి తీసుకువచ్చింది. పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించినా శ్రీనివాస్‌లో మార్పురాలేదు. గుండె సంబంధిత వ్యాధితో జన్మించిన కుమారుడు వివేక్‌కు బాలమ్మ కూలి పనులకు వెళ్లి ఆపరేషన్ చేయించింది. జులాయిగా తిరుగుతున్న శ్రీనివాస్ హుజురాబాద్‌లో ఒక దొంగతనం కేసులో జైలుకు వెళ్ళడంతో బాలమ్మ తల్లి విడిపించుకు వచ్చింది. క్రిస్మస్ పండుగకు సీసీసీకి వచ్చిన శ్రీనివాస్ భార్యతో కలిసి ఇక్కడే ఏదైనా పని చూసుకుని ఉంటానని చెప్పాడు. రెండు రోజులుగా భార్యపై అనుమానంతో గొడవ పెట్టుకున్నాడు. ఆదివారం ఉదయం జరిగిన గొడవలో భార్య, కుమారుడిని కత్తితో గొంతు కోయడంతో వారు అక్కడికక్కడే మృతిచెందారు. సంఘటన స్థలాన్ని మంచిర్యాల డీసీపీ వేణుగోపాల్‌రావు, సీసీసీ, నస్పూర్ సీఐ ప్రమోద్‌రావు, ఎస్సై ఉమాసాగర్ సందర్శించి వివరాలు సేకరించారు. నిందితుడు శ్రీనివాస్ పరారీలో ఉన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కౌలురైతు దంపతుల ఆత్మహత్యాయత్నం

భార్య మృతి, చికిత్స పొందుతున్న భర్త


విజయ మృతదేహం

లక్సెట్టిపేట(మంచిర్యాల): మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలంలోని చందారం గ్రామానికి చెందిన కౌలు రైతు దంపతులు తేజవత్ బాబులాల్(35), విజయ(30) శనివారం పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విజయ మృతి చెందగా బాబులాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాబులాల్ ఖరీఫ్‌లో ఐదెకరాల పంటపొలాన్ని కౌలుకు తీసుకున్నాడు. పంటల సాగుకు, ఇంటి నిర్మాణానికి ప్రైవేటు వ్యక్తుల వద్ద రూ.5లక్షల వరకు అప్పులు చేశాడు. ఎకరంలో పత్తి, మూడెకరాల్లో వరి, ఎకరంలో కంది పంటను సాగు చేశారు. వరిపంటకు దోమపోటు వచ్చి దిగుబడి తగ్గింది. పత్తిపంట కాతకు రాకపోగా కంది అంతంత మాత్రంగానే ఉండడంతో అప్పులుతీర్చే మార్గంలేక దంపతులు మనస్తాపానికి గురయ్యారు. దీంతో శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గమనించిన స్థానికులు 108 వాహనంలో ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే విజయ మృతి చెందింది. బాబులాల్‌ను మంచిర్యాలలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలి తండ్రి ఇస్లావత్ సోమ్లా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నయోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కాగజ్‌నగర్‌లో భారీ చోరీ

- మీనాక్షి షాపులో రూ.19లక్షల విలువైన నగలు అపహరణ
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

కాగజ్‌నగర్(సిర్పూర్): పట్టణంలోని మహాత్మా గాంధీ రోడ్డుపై ఉన్న మీనాక్షి జువెల్లర్స్‌లో భారీ చోరీ జరిగింది. శనివారం రాత్రి 9.30 గంటలకు షాపు యజమాని కొలిపాక చంద్రశేఖర్ దుకాణాన్ని మూసివేసి వెళ్లిపోగా అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు షటర్ తాళాలను పగులగొట్టి చోరీకి యత్నించినట్లు పట్టణ సీఐ ఆరె వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు దుకాణంలో చొరబడి సుమారు రూ.19 లక్షల విలువైన 68 తులాల బంగారు ఆభరణాలు అపహరించారు. ఆదివారం ఉదయం స్తానికులు గమనించి చంద్రశేఖర్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ కల్మేశ్వర్ శింగనెవార్, డిఎస్పీ పి.సాంబయ్య పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మీనాక్షి జువెల్లర్స్ యజమాని చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటేశ్వర్ తెలిపారు.


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ కల్మేశ్వర్

కిడ్నాప్ కేసు నమోదు చేయాలి

- పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన

కాసిపేట(బెల్లంపల్లి): మండలంలోని లంబాడితండాకు చెందిన యువతి మిస్సింగ్ కేసు ఆందోళనకు దారితీసింది. తండాకు చెందిన శ్రావణ్య శనివారం రాత్రి నుంచి కనిపించకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అదేగ్రామానికి చెందిన భుక్య కృష్ణ అనే యువకుడిని వివాహం చేసుకున్న యువతి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. విషయం తెలుసుకున్న ఇరువురి కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్ చేరుకున్నారు. అమ్మాయి మైనర్ అయినందువల్ల కిడ్నాప్ కేసునమోదు చేయాలని యువతి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు ప్రేమజంటను మందమర్రి సీఐ కార్యాలయానికి తరలించారు. అయినా ఆందోళన విరమించకపోవడంతో పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్సై సర్దిచెప్పడంతో విరమించారు. సంఘటనపై పూర్తిగా విచారణ జరిపి కేసునమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.


పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళనకు దిగిన బంధువులు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

రెబ్బెన(ఆసిఫాబాద్): మండలంలోని వంకుల గ్రామ సమీపంలో శనివారం రాత్రి అదుపు తప్పి కారు బోల్తా పడిన ఘటనలో కాగజ్‌నగర్‌కు చెందిన కోళ్ల శివప్రసాద్(23)మృతి చెందినట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు. కాగజ్‌నగర్‌కు చెందిన శివప్రసాద్ అతని స్నేహితుడు జితేందర్‌రెడ్డితో కలిసి శనివారం రాత్రి కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్ నుంచి కాగజ్‌నగర్‌కు కారులో బయలుదేరారు. మార్గమధ్యంలోని వంకులం బస్టాండ్ సమీపంలో కారు అదుపు తప్పి బోల్తాపడటంతో శివప్రసాద్ అక్కడిక్కడే మృతి చెందగా జితేందర్‌కు తీవ్రగాయాలయ్యాయి. దీంతో జితేందర్‌ను హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. మృతుడి తండ్రి సాయికుమార్ అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అంగన్‌వాడీ బియ్యం పట్టివేత

గుడిహత్నూర్(బోథ్): మండలంలోని శంభూగూడ అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన సుమారు 40 కిలోల బియ్యాన్ని మన్నూర్‌కు తరలిస్తుండగా గ్రామ యువకులు పట్టుకున్నారు. అంగన్‌వాడీ కార్యకర్త దుర్వ శోభ శనివారం రాత్రి కేంద్రం నుంచి మన్నూర్ చెందిన ఓ వ్యక్తికి బియ్యం సంచి ఇచ్చి మోటారు సైకిల్‌పై తరలిస్తుండగా కుమ్రం నాగోరావ్, తొడసం సోనేరావ్, సిడాం గణేష్, కాత్లే భరత్‌లు మోటారు సైకిల్‌ను వెంబడించి పట్టుకున్నారు. విషయాన్ని సీడీపీవో హసీనాకు ఫోను ద్వారా సమాచారం అందించినట్లు యువకులు తెలిపారు. లబ్ధిదారులకు అందాల్సిన భోజనం సరుకులు కార్యకర్తల కారణంగా దుర్వినియోగం అవుతున్నాయని అక్రమాలు జరగకుండా పర్యావేక్షించాల్సిన ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య


మల్లేశ్ మృతదేహం

మందమర్రిరూరల్(చెన్నూర్): రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధి గుడిపెల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో దామెర కుంట మల్లేశ్ (29)అనే యువకుడు ఆదివారం పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ప్రేమ్‌కుమార్ తెలిపారు. నెన్నెల మండలంలోని ఆవడం గ్రామానికి చెందిన మల్లేశ్ కల్లు గీత కార్మికునిగా జీవనం కొనసాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన సంతోష్‌గౌడ్ తన కల్లు కుండలో పురుగుల మందు కలిపాడని మల్లేశ్‌పై ఫిర్యాదు చేశాడు. ఈ విషయంలో కలత చెందిన మల్లేశ్ శనివారం తన మిత్రుని ద్విచక్ర వాహనం తీసుకుని ఇంటి నుంచి వెళ్లి పోయాడు. చీకటయినా రాకపోయేసరికి ఆదివారం పరిసర ప్రాంతాలు వెతకగా గుడిపెల్లి పరిసర ప్రాంతంలో శవమై కనిపించాడు. మృతుని సోదరుడు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతునికి 15రోజుల క్రితమే నిశ్చితార్థం అయినట్లు తెలిసింది.

వివాహిత బలవన్మరణం

పెంబి(ఖానాపూర్): మండలంలోని గుమ్మెనలో మనస్థాపంతో పురుగుల మందుతాగి యువతి బలవనర్మరణానికి పాల్పడ్డట్టు ఎస్సై సంజీవ్ తెలిపారు. పెంబి మండలం ఇటిక్యాల పంచాయతీ పరిధిలోని గుమ్మెన గ్రామానికి చెందిన రొడ్డ లక్ష్మి(30) భర్త నర్సయ్య, ముగ్గురు కుమారులతో నివాసముంటోంది. కొంతకాలంగా భర్త అతిగా మద్యం సేవించడంతో పాటు ఖాళీగా ఉంటుండంతో కుటుంబం గడువడం కష్టంగా మారింది. ఎన్నిసార్లు చెప్పినా భర్త తీరులో మార్పు రాకపోవడంతో తీవ్ర మనస్థాపం చెంది శనివారం రాత్రి పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

కాసిపేట: రైతులు ఆవులు, గేదెలకు వేసే గాలికుంటు వ్యాధి టీకాలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ రౌతు సత్తయ్య సూచించారు. ఆదివారం మండలంలోని ముత్యంపల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు శిబిరం ప్రారంభించి టీకాలు వేశారు. గ్రామాల్లో శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏడాదికి రెండుమార్లు ప్రభుత్వం నిర్వహించే ఈకార్యక్రమంతో రైతులకు మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి తిరుపతి, కోఅప్షన్ సభ్యుడు సిరాజ్‌ఖాన్, నాయకులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్



మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్ట్రే
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు ..దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522





శెనగలో ఎండుతెగులు నివారణకు చర్యలు

ఈవారం వ్యవసాయ సూచనలు

Padi-Panta

శెనగపచ్చ పురుగు :

- ఈపురుగు మొగ్గ, పూత, పిందె దశలలో ఎక్కువగా ఆశిస్తుంది.
- తల్లిపురుగు లేత చిగుళ్లపై, పూమొగ్గలపై, లేత పిందెలపై విడివిడిగా లేత పసుపురంగు గుడ్లు పెడుతుంది. నార పురుగులు మొగ్గల్ని గోకి తింటూ తర్వాత దశలో కాయలోకి తలను చొప్పించి మిగిలిన శరీరాన్ని బయటుంచి లోపల గింజలను డొల్లచేస్తాయి.
- ఈ పురుగు నివారణకు లీటరు నీటికి 1.5గ్రాముల ఎస్పేట్ లేదా క్వినాల్‌ఫాస్ మి.లీ కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇండాక్సికార్బ్ 1మి.లీ లేదా స్పైనోశాడ్ 0.3 మి.లీ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఎండు తెగులు:

- తెగులు సోకిన మొక్కల ఆకులు వడలిపోయి పసుపురంగులోకి మారి రాలిపోతాయి. అక్కడక్కడా గుంపులుగుంపులుగా చనిపోతాయి.
- ఈ తెగులు నివారణకు లీటరు నీటికి మూడుగ్రాములు కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపి మొక్కల మొదళ్లు తడిచేవిధంగా తెగులు ఆశించిన మొక్కలకు, దగ్గరలో ఉన్న మంచి మొక్కలకు కూడా పోయాలి.

మిరపలో పూత పురుగు:

ప్రస్తుతం పూత, పిందెదశలో ఉన్న మిరపపంటకు పూతపురుగు ఆశించిన నష్టపరుస్తున్నట్లు సమాచారం. ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టాలి.

- పిందెదశలో కాయలు గిడసబారి, గింజలు లేకుండా త్వరగా పండుబారి కాయలు కొంకర్లు తిరిగి పూత, కాత విపరీతంగా రాలుతుంది.
- దీని నివారణకు పూతదశలో లీటరు నీటికి 5శాతం వేపగింజల కషాయం లేదా 5మి.లీ వేపనూనె కలిపి పిచికారి చేయాలి.
- ఉధృతి ఎక్కువగా ఉంటే 1.25 మి.లీ ట్రైజోఫాస్ పిచికారిచేసి వారంరోజుల తర్వాత లీటరు నీటికి 2మి.లీ క్లోరిఫైరిపాస్ కలిపి పిచికారి చేయాలి.

కొమ్మ ఎండు, కాయకుళ్లు తెగులు:

- ఈ తెగులు ఆశించడంవల్ల ముదురు కొమ్మల బెరడుపై గోధుమరంగు మచ్చలు ఏర్పడి కొమ్మలు పైనుంచి కిందకు ఎండుతాయి.
- ఈ తెగులు నివారణకు ఎకరానికి ప్రొపికొనజోల్ 200మి.లీ లేదా డైఫెన్‌కొనజోల్ 100మి.లీ లేదా 200మి.లీ అజాక్సీస్ట్రోబిన్ లేదా 500గ్రాముల కాపర్ హైడ్రాక్సైడ్ లేదా 5శాతం పైరక్లోస్ట్రాబిన్, మిటిరమ్ 55శాతం(క్యాబ్రియోటాస్ 600గ్రా) పూత సమయంలో, కాయలు పండుబారే సమయంలో పిచికారి చేయాలి.

చలికాలంలో వరి నారుమళ్ల యాజమాన్యం:

- చలినుంచి కాపాడేందుకు నారుమడులను పలుచని పాలిథీన్‌పట్టాతో లేదా యూరియా బస్తాలతో కుట్టిన పట్టాను కర్రలతో లేదా ఇనుప ఊచలతో నారుమడిపై రాత్రివేళ కప్పిఉంచి మరుసటిరోజు ఉదయాన్నే తీసివేయాలి.
- నారుమడిలో సాయంత్రం వేళ సమృద్ధిగా నీరు పెట్టి మరుసటిరోజు ఉదయాన్నే నీటిని తీసివేసి కొత్తనీరు పెట్టాలి.
- నారుమడిలో జింక్‌లోప లక్షణాలు కనిపించిన వెంటనే జింక్‌సల్ఫేట్ 1.0, 2.0గ్రాములు లీటరు నీటికి కలిపి అవసరం మేరకు 5రోజుల వ్యవధిలో ఒకటి రెండుసార్లు పిచికారి చేయాలి.
- విత్తిన 15రోజుల తర్వాత 2.5 కిలోల యూరియాను పైపాటుగా వేయాలి. ఈ యూరియాతో పాటు కార్బండజిమ్ 25శాతం, మ్యాంకోజెబ్ 50శాతం కలిపిన మిశ్రమ శిలీంద్రనాశనాన్ని 6.25గ్రాములు పట్టించి విత్తుకొన్నట్లయితే నారు ధృడంగా పెరుగుతుంది.
- నారుమడిలో అగ్గితెగులు ఆశించకుండా ముందస్తుచర్యగా ట్రైసైక్లోజోల్ 0.6గ్రాములు లీటరు నీటికి కలిపి ఒకసారి పిచికారి చేయాలి.
- రబీ పంటకాలంలో కాండంతొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. విత్తిన 15రోజులకు నారుమడికి కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 800ల గ్రాములు వేసుకోవాలి.

తీగజాతి కూరగాయలు:

- బీర, సోర, కాకర, పొట్ల పంటల్లో పక్షికన్ను తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఎక్కువగా ఉంది. కావున రైతులు ముందస్తుగానే దీనిని గమనించి తగిన నివారణ చర్యలు చేపట్టాలి.
- ఈ తెగులు ఆశించడంతో ఆకులు, కాయలపై గుండ్రని చిన్నచిన్న మచ్చలు ఏర్పడి ఆకులు రాలిపోతాయి. ఈ తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3గ్రాములు లేదా కార్బండజిమ్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పదిరోజులకు ఒకసారి చొప్పున రెండుసార్లు పిచికారి చేయాలి.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.



మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..

మంచిర్యాల టౌన్(ఆర్‌సీ)	9010204423
మంచిర్యాల సిటీ	9603505050
మంచిర్యాల క్రైం	9704646937
మంచిర్యాల అర్బన్	9866342353
మంచిర్యాల అగ్రికల్చర్	9985600781
హాజీపూర్	9849248188
శ్రీరాంపూర్	9030777044
నస్పూర్	9177778751
లక్షెట్టిపేట	9849954456

నిత్యావసర సరుకుల అందజేత



సరుకులు అందజేస్తున్న సమితి సభ్యులు

దండేపల్లి: మండల కేంద్రానికి చెందిన నిరుపేద మహిళ బండారి వసంతకు మంచిర్యాలకు చెందిన గోలిరాము, లక్ష్మణ్ సోదరులు బట్టలు, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. వీటిని దండేపల్లి సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో వసంతకు ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో భజనమండలి కన్వీనర్ రాపర్తి రాజన్న, సభ్యులు మల్లూరి వినోద్, గుడికందుల లచ్చన్న, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో పోలీసుల హల్‌చల్

- 50 కేసులు నమోదు.. పోలీసుల అదుపులో 27 మంది



డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న సీఐ వేణుచందర్

మంచిర్యాలక్రైం: డిసెంబర్ 31 అర్ధ రాత్రి న్యూఇయర్‌కు ఘనంగా వీడ్కోలు చెప్పడానికి రాత్రి నుంచే సిద్ధమైన మందు బాబులపై పోలీసులు నజర్ పెట్టారు. అర్ధరాత్రి ఫుల్లుగా తాగి వాహనాలతో రోడ్లపైకి వచ్చే వారే లక్ష్యంగా తనిఖీలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా డీసీపీ వేణుగోపాల్ రావు పర్యవేక్షణలో ఏసీపీ, సీఐ, ఎస్సైలు పలు బృందాలుగా ఏర్పడి పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. అర్ధరాత్రి వరకు తనిఖీలు చేపట్టి 50 కేసులు నమోదు 27 మంది అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అవంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా చర్యలు చేపట్టారు. పోలీసులు పలు చోట్ల తనిఖీలు చేస్తున్నారని తెలియడంతో చాలామంది ఇళ్లకే పరిమితమై సంబరాలను జరుపుకున్నారు. ఈ తనిఖీల్లో పట్టణ సీఐ వేణు చందర్, స్వామి, సతీశ్, ఏఎస్‌ఐ భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

హోరాహోరీగా టీ-20 లీగ్ మ్యాచ్‌లు

- మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జట్ల విజయం
- నేటితో పోటీలు ముగింపు



మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందజేస్తున్న హైదరాబాద్, జిల్లా అసోసియేషన్ సభ్యులు



మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందజేస్తున్న జిల్లా అసోసియేషన్ సభ్యులు

ఖేల్

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంకటస్వామి మెమోరియల్ టీ-20 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు రెండోరోజు ఆదివారం హోరాహోరీగా సాగాయి. హాజీపూర్ మండలం గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ మైదానంలో ఆయా జట్ల మధ్య పోటీ రసవత్తరంగా సాగుగింది. ఈ లీగ్ పోటీల్లో మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల జట్లు పాల్గొన్నాయి. లీగ్ మ్యాచ్‌లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోదాటి ప్రదీప్, కోచ్ ప్రదీప్, సభ్యుడు వేణు, సెలక్షన్ కమిటీ సభ్యుడు సాంబయ్య ఆధ్వర్యంలో సాగుతున్నాయి. కాగా సోమవారంతో ఈ పోటీలు ముగుస్తాయి.

మంచిర్యాల జిల్లా జట్టు ఖాతాలో మరో విజయం

టీ-20 రెండో రోజులో మొదటి సెషన్‌లో మంచిర్యాల-నిర్మల్ జిల్లా జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన నిర్మల్ జిల్లా జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 111 పరుగులు చేసింది. జట్టులో అభితేజ్‌రెడ్డి 29, లానాయక్ 27, యశ్వంత్‌రాజ్ 20 పరుగులు చేశారు. మంచిర్యాల జిల్లా జట్టు బౌలింగ్ చేయగా రాకేశ్ 3, అరవింద్‌రెడ్డి 2, సదన్, రాజేశ్వర్ రెడ్డి చెరో వికెట్ తీశారు. అనంతరం మంచిర్యాల జిల్లా జట్టు 112 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగగా 2 వికెట్లు కోల్పోయి 112 పరుగులు చేసి గెలుపు సాధించింది. అరవింద్‌రెడ్డి 47 బాళ్లకు 11 ఫోర్లు, 3 సిక్స్‌లతో 78 పరుగులు చేసి జిల్లా జట్టు విజయంలో మరోసారి కీలకంగా వ్యవహరించాడు. 78 పరుగులు చేసి 2 వికెట్లు తీసిన అరవింద్‌రెడ్డి రెండో రోజు కూడా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ దక్కించుకున్నాడు.

కుమురంభీం ఆసిఫాబాద్ జట్టు విజయం

టీ-20 మ్యాచ్ రెండో సెషన్‌లో కొమురంభీం ఆసిఫాబాద్-ఆదిలాబాద్ జిల్లా జట్లు లీగ్ పోటీలో తలపడ్డాయి. ఈ పోటీలో మొదట ఆదిలాబాద్ జిల్లా జట్టు బ్యాటింగ్‌కు దిగగా 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేసింది. జట్టులో జైగణేశ్ 92, హిమ్‌తేజ 63 అత్యధిక పరుగులు చేశారు. 188 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుని విజయం సాధించింది. జట్టులో సైఫ్ 75, శ్రీనివాస్ 68 పరుగులు చేసి జట్టు విజయానికి కీలకంగా వ్యవహరించారు. ఆదిలాబాద్ జట్టులోని అన్వేశ్ 3 వికెట్లు, ప్రేమ్‌కు ఒక వికెట్ దక్కింది. కాగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జట్టు క్రీడాకారుడు సైఫ్ 48 బాళ్లల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లు కొట్టగా మొత్తం 75 పరుగులు చేసినందుకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకున్నాడు.



అట్టహాసంగా ముగిసిన క్రీడా పోటీలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలు ఆదివారం అట్టహాసంగా ముగిశాయి. బెటాలియన్‌లో శిక్షణ పొందుతున్న వేతనంతో కూడిన శిక్షణ పోలీస్ కానిస్టేబుళ్లకు ఈ స్పోర్ట్స్, గేమ్స్ నిర్వహిస్తున్నారు. చివరి రోజు వాలీబాల్, షాట్‌పుట్, 100 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెం పోటీలను బెటాలియన్ కమాండెంట్ జీ.వీ.ఎస్.మూర్తి చేతుల మీదుగా ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు అందజేశారు. ఇక మూడు రోజులుగా సాగుతున్న ఈ క్రీడా పోటీలో మొత్తం వంద మంది శిక్షణ పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. పోటాపోటీగా సాగిన ఈ క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో రసవత్తరంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆయా క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు జ్ఞాపికలు, ప్రసంసపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్, ఆర్‌ఐలు లెనిన్‌బాబు, ఆర్.పీ.సింగ్, సతీశ్ కుమార్, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.



విజేతలతో కమాండెంట్ మూర్తి







శాంతియుతంగా నిరసనలు తెలుపుకోవాలి

- చట్టం ముందు అందరూ సమానులే
- న్యాయమూర్తి జయరాంరెడ్డి
- కవ్వాల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న న్యాయమూర్తి

జన్నారం(ఖానాపూర్): ఏదైనా సమస్య ఉంటే శాంతి యుతంగా, అహింస మార్గంలో నిరసన తెలుపుకోవాలి కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అహింసా మార్గం వైపు వెళ్లకూడదని లక్సెట్టిపేట జూనియర్ సివిల్ న్యాయమూర్తి జయరాంరెడ్డి పేర్కొన్నారు. జన్నారం మండలం కవ్వాల్‌లో ఆదివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పల్లెల్లో ఏవైనా వదంతులు వినిపిస్తే తొందరపడకుండా ఏది నిజం, ఏది అబ ద్దమో తెలుసుకుని నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కొందరు సోషల్ మీడియాలో అనవసర రాద్ధాంతాలు చేస్తూ పైశాచికానందం పొందుతున్నారని పేర్కొన్నారు. అలాంటి వారికి ఎప్పటికైనా ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఏదై న నష్టం జరిగితే కోర్టులు, పోలీసులు ఉన్నారని వారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకోవా లని సూచించారు. సివిల్ కేసులు పెద్దమనుషుల సహాయంతో గ్రామాల్లోనే పరిష్కారం చేసుకోవచ్చని, లేదా ఉచిత న్యాయ సలహాలు తీసుకోవడానికి కోర్టులో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందరికీ సమాన న్యాయం జరగాలని రిజర్వేషన్లు ఏర్పాటు చేశారని, చదువుకుని , రిజర్వేషన్‌కు తగ్గట్టుగా ఫలాలు అందుకోవాలని సూచిం చా రు. ఇక్కడి నుంచి జాతి వైరం ఆగాలని, నేరం చేసిన వారికి ఆశ్రయం ఇవ్వకూడదని, ఇక జాతి గొడవలు ఇక్కడితో అంతం కావాలని కోరారు.

ఆర్టీసీకి సం'క్రాంతి'

- ఆదిలాబాద్ రీజియన్ నుంచి 110 ప్రత్యేక బస్సులు
- ఈ నెల 10 నుంచి 13 వరకు పండుగకు బస్సుల రాకపోకలు




మంచిర్యాల డిపోలోని ఆర్టీసీ బస్సులు

మంచిర్యాలఅర్బన్: సంక్రాంతి తెలుగు సంప్రదానికి ప్రతీక. పండుగకు దేశ, విదేశాల నుంచి సైతం తెలుగువాళ్లు తమ సొంత ఊళ్లకు వస్తుంటారు. మరోవైపు విద్యాసంస్థలకు సెలవుల ప్రకటించడం వల్ల ప్రయాణికుల రాకపోకలతో ఆర్టీసీకి ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈనేపథ్యంలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఆదిలాబాద్ రీజియన్ నుంచి ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఉట్నూర్, భైంసా, ఆసిఫాబాద్ డిపోల నుంచి హైదరాబాద్‌కు 110 బస్సు సర్వీసులు నడపనున్నారు. ఈనెల 10 నుంచి 13 వరకు ప్రత్యేక బస్సుల రాకపోకలు సాగించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మంచిర్యాల డిపో నుంచి సాధారణ రోజుల్లో 30 బస్సులు హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తుంటాయి. పండుగ వేళను పురస్కరించుకుని ప్రత్యేకంగా మరో 30 బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు. ఇవి కాకుండా ప్రయాణికుల అవసరాలను బట్టి అదనంగా బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. రీజియన్‌లోని డిపోల వారీగా సంక్రాంతి పండుగ వేళ నడపనున్న బస్సుల వివరాలు..

ఆదిలాబాద్	ఆసిఫాబాద్	భైంసా	మంచిర్యాల	నిర్మల్	ఉట్నూరు
21	11	11	30	30	7

మనీ FOCUS సాక్షి
సోమవారం జనవరి | 1 | 2018



పల్లె ప్రగతి పథకం కింద ప్రభుత్వం కొన్ని ప్రాథమిక అంశాలను పరిగణనలోకి తీసుకొని వెనుకబడిన మండలాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలోనే తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఎక్కువ నిరక్షరాస్యత, ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్కువ ప్రసవాల శాతం.. ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలు, పౌష్టికాహారం సరిగా అందని ప్రాంతాలను గుర్తించి ఈ పథకం కింద ఎంపిక చేశారు.

75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం

150 తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో ఎంపికైన మండలాలు

రూ.653 కోట్లు స్వయం ఉపాధి కల్పనకు కేటాయించిన నిధులు..

రూ.450 కోట్లు ప్రపంచ బ్యాంకు సమకూరుస్తున్న నిధులు

రూ.203 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించాల్సిన నిధులు

పట్టాలెక్కని పల్లె ప్రగతి


నిధులున్నా ఖర్చుచేయని వైనం.. మూడేళ్లుగా ప్రచారానికే పరిమితం

జనగామ నుంచి ఇల్లందుల వెంకటేశ్వర్లు:

ప్రపంచ బ్యాంకు సహకారంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రారంభించిన తెలంగాణ పల్లె ప్రగతి పథకం (తెలంగాణ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్ట్ –టీఆర్ఐజీపీ) పట్టాలెక్కడం లేదు. పథకం ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్న పురోగతి కన్పించడం లేదు. కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు ఖర్చు చేయని దుస్థితి కన్పిస్తోంది.

ఉపాధి కల్పనే ప్రధానాంశం..

పల్లె ప్రగతి కింద గుర్తించిన గ్రామాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలను వృద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం. గ్రామీణ ఉత్పత్తి రంగాలను అభివృద్ధి చేస్తూనే ప్రజల ఆసక్తిని బట్టి ఉపాధి కల్పించాలి. గేదెలు, గొర్రెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, స్వయం ఉపాధి పొందడం కోసం ఏర్పాటు చేసుకునే కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాల్సి ఉంది. మహిళా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు అందించడం ప్రత్యేక అంశం.



ఆయా జిల్లాలు (ఎంపికైన మండలాలు): వరుసగా.. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, మెదక్, నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్

కేటాయింపులు ఉన్నా..

రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సంయుక్తంగా తెలంగాణ పల్లె ప్రగతి పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రపంచ బ్యాంకు రూ.450 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.203 కోట్లతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థికవృద్ధి రేటును పెంచడం కోసం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

కొనసాగింది ఆరు నెలలే..


హైదరాబాద్ మినహా నాటి తొమ్మిది ఉమ్మడి జిల్లాలోని 150 అత్యంత వెనుకబడిన మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. అప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని 2015, ఆగస్టులో మెదక్ జిల్లా కౌడిపల్లిలో ప్రారంభించారు. ఆరు నెలలపాటు పల్లె ప్రగతి కార్యక్రమాలు కొనసాగాయి. ఉన్నట్టుండి ఈ కార్యక్రమాల అమలును నిలుపుదల చేశారు.

లక్ష్యం పెద్దదే.. అయినా..

రూ.653 కోట్ల వ్యయంతో 150 మండలాల్లోని సుమారు 75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చేపట్టిన ఈ పథకం అర్ధంతరంగానే ఆగిపోయింది. పల్లె ప్రగతితో తమ జీవితాలు మారిపోతాయని భావించిన వెనుక బడిన ప్రాంతాల్లోని ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు.

ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటుగా పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సౌకర్యం స్థానికంగానే కల్పిస్తారు.

ఈ పథకంలో మంచి అంశాలను చేర్చినా అమలులో జాప్యం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నా ఏ కారణాల వల్ల నిలిపివేశారో తెలియడం లేదు. ఈ పథకంపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



లైన్ క్లియర్

ఢిల్లీ టూ చెన్నై.. చురుగ్గా సాగుతున్న రైల్వే మూడో లైన్ పనులు

పెద్దపల్లి నుంచి ఆది వెంకట రమణారావు:

ఉత్తర, దక్షిణ భారత దేశాన్ని అనుసంధానం చేసే కీలకమైన రైల్వే మూడో ట్రాక్ కొత్త సంవత్సరంలో మొదలు కానుంది. ఢిల్లీ టూ చెన్నై గ్రాండ్ ట్రంక్‌లైన్‌లో రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేస్తున్న మూడో లైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గూడ్స్ రైళ్లతో ఆదాయం మరింత పెంచుకోవడం, ప్యాసింజర్ రైళ్లు మరిన్ని నడిపించడం, సమయం ఆదా చేయడానికి ఈ మూడో లైన్ దోహదం చేయనుంది. ఇందుకోసం ఉత్తర తెలంగాణలోని వరంగల్ అర్బన్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సాగుతున్న పనులు చివరి దశకు చేరుకొన్నాయి.



రామగుండంలో చురుగ్గా సాగుతున్న మూడో లైన్ పనులు

కాజీపేట టూ బల్లార్షా

ఎన్నో ఏళ్లుగా ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా కేంద్రం వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు 202 కిలోమీటర్ల మేర రైల్వే మూడో లైన్‌ను నిర్మించేందుకు అనుమతినిచ్చింది. రూ.2063.03 కోట్ల అంచనా వ్యయంతో 2010 జనవరిలో పనులు మొదలయ్యాయి. పలు సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఎగువ, దిగువతో కూడిన రెండు లైన్లు మాత్రమే ఉండడంతో రద్దీ అధికమై, రైల్వేశాఖకు నష్టం వాటిల్లుతోంది. దీనితో దక్షిణమధ్య రైల్వేశాఖ కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు కొత్తగా మూడో రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టింది. ఈ పనులు మొత్తం పూర్తయ్యేనాటికి రూ.2,403.22 కోట్లు ఖర్చు కావచ్చన్నది రైల్వే శాఖ అంచనా.

ఈ రూట్లో రద్దీ అధికం..

ఉత్తర, దక్షిణ భారత దేశాలను కలిపే కాజీపేట టూ బల్లార్షా రైల్వే లైను అత్యంత రద్దీగా ఉంటుంది. చెన్నై టూ ఢిల్లీ వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఈ మార్గంలోని ఘట్ చందూర్, మానిక్‌ఘడ్, కాగజ్‌నగర్, రేచిన్‌రోడ్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం, రాఘవాపూర్, పెద్దపల్లి, జమ్మికుంటలో గూడ్స్ రైళ్లు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. సిమెంట్, బొగ్గు, ఎఫ్‌సీఐ సరుకులను రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా ఒక్కో స్టేషన్‌లో ఏటా సుమారు రూ.వెయ్యి కోట్ల నుంచి రూ.1500 కోట్ల ఆదాయం రైల్వేకు వస్తోంది.

ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం ట్రాక్‌పై 100 రైళ్లు నడవాల్సి ఉంటే, 180 రైళ్లు నడుస్తున్నాయి.

“ కాజీపేట–మందమర్రి–బల్లార్షా లైనులో సింగరేణి బొగ్గు గనులు అధికంగా ఉన్నాయి. మూడో రైల్వే ట్రాక్ పూర్తయితే బొగ్గు రవాణా ఊపందుకోవడంతో పాటు, రైల్వే ఆదాయం గణనీయంగా పెరగనుంది.

“ మూడో రైల్వే లైను పనులను విభజించి చేపడుతున్నారు. దీన్నే చెన్నై – న్యూఢిల్లీ నుంచి గ్రాండ్ ట్రంక్ రూట్‌గా పేర్కొంటారు. ఈ లైన్ కోసం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, కరీంనగర్ జిల్లాల పరిధిలో 29.35 ఎకరాల భూమిని సేకరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.160 కోట్లు కేటాయించడంతో పనులు త్వరగా సాగుతున్నాయి. పనులు తుది దశకు రావడంతో జనవరి నెలలో రైల్వే మూడో ట్రాక్ నుంచి రైళ్లు నడిపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సేఫ్టీ అధికారుల బృందం పర్యటించి ట్రాక్ స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా ప్రారంభోత్సవానికి తేదీ ఖరారు చేస్తామని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.

2018 Happy New Year

కొత్త బంగా

- నూతన సంవత్సరంలో మార్పు అనివార్యం
- దురలవాట్లకు స్వస్తి పలికితే మేలు
- నూతనోత్సాహంతో ముందుకెళ్తే విజయం
- విజయానికి చేరువ చేసే ప్రణాళిక

మంచిర్యాలటౌన్: కొత్త సంవత్సరం వచ్చేసింది. కొంగొత్త ఆశలకు ప్రాణం పోసింది. జీవిత ప్రయాణంలో స్మృతులను మూటగట్టుకుని బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తూ.. ఓ మైలు రాయి వెనుకబడిపోయింది. అంతకుమించిన నూతనోత్తేజంతో నూతన సంవత్సరం మన ముందు అడుగిడింది. కోటి ఆశల కొత్త కాంతులు విరిసే వేళ.. మీ జీవితాలను మార్చే సోపానాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం

ప్రణాళికతో ముందుకెళ్దాం..



ఏ పని చేయాలన్నా ముందుగా సంకల్పం ఉండాలి. నూతన సంవత్సరంలో నూతన పనులకు శ్రీకారం చుట్టాలన్నా, మనకు నచ్చని పనులను వదిలేయాలన్నా మన మనస్సును నిగ్రహించుకుంటేనే సాధ్యమవుతుంది. కొత్త సంవత్సరంలో ముందుగా వచ్చే మూడు నెలలు పరీక్షల కాలం. విద్యార్థులు గుర్తించాలి. విద్యార్థి దశ నుంచే సమయం విలువ తెలుసుకోవాలి. చదువు, ఆహారపు అలవాట్లలో పక్కా ప్రణాళిక ఉంటే ఏ పనైనా చిన్నదవుతుంది. ఇప్పటి నుంచే కళ్ల ముందు ఉన్న కాలాన్ని సద్వినియోగం చేసుకుంటే ప్రశాంతంగా పరీక్షలు రాయవచ్చు. వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల్లో పది, ఇంటర్, డిగ్రీ, పీజీ, పరీక్షలతో పాటు, ఎంసెట్, ఐసెట్, వంటి పోటీ పరీక్షలు సైతం నిర్వహిస్తారు. విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికను రూపొందించుకోవాలి.

'సెల్'కు సమయాన్ని తగ్గించాల్సిందే..




సెల్‌ఫోన్ మన జీవితంలో తప్పనిసరి. కానీ అదే మనకున్న సమయాన్ని వృథా చేస్తుందన్న విషయాన్ని గుర్తించాలి. ప్రతి ఒక్కరి చేతిలోనూ స్మార్ట్ ఫోన్లు ఉండడంతో, ఫేస్‌బుక్, వాట్సప్, గేమ్స్, ఇతర యాప్స్‌తో పాటు స్నేహితులతో ఫోను మాట్లాడేందుకే ఉన్న సమయాన్ని కేటాయిస్తున్నారు ఎక్కువ మంది. ఈ పరిస్థితుల్లో సెల్‌ఫోన్ ముఖ్యమే అయినా, అది వాడేందుకు ఒక సమయాన్ని కేటాయించుకోవాలని గుర్తించాలి. ఫోను కోసం కొంత సమయాన్ని కేటాయించి, మన భవిష్యత్ ఉన్నత స్థానానికి వెళ్లేందుకు మిగిలిన సమయాన్ని కేటాయించుకోవాలని నిర్ణయించుకుందాం.

డబ్బు విలువ తెలుసుకోవాలి..



డబ్బు మన దగ్గరున్నప్పుడు దాని విలువ తెలియదు. డబ్బు చేతుల్లో లేనప్పుడు దాని అవసరం పడినప్పుడు విలువ ప్రతి ఒక్కరికీ డబ్బు విలువ తెలుస్తుంది. ఇదే విషయాన్ని తల్లిదండ్రులు చిన్నారులకు అలవాటు చేయాలి. ఆ డబ్బును మన అవసరాలకు మాత్రమే ఖర్చు చేసేలా వారిని సిద్ధం చేయాలి. అవసరం లేకున్నా, డబ్బును వృథా చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించి, ఒక్కసారి డబ్బును కాపాడుకోక పోతే తర్వాత మనం ఎన్నో ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందనేది పిల్లలకు తెలియజేయాలి. డబ్బు పొదుపు చేసేందుకు నిర్ణయం తీసుకోవాలి. .

లక్ష్యంతో ముందుకెళ్లాలి...



ప్రతీ ఒక్కరికీ ఏదో ఒక లక్ష్యం ఉంటుంది. లేదంటే వారి జీవితం అంధకారమవుతుంది. విద్యార్థి దశలో ఉన్నవారు, భవిష్యత్‌లో వారు ఏం సాధించాలనుకుంటున్నారనే విషయమై ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్తే వారు ఏం చదవాలనే దానిపై అవగాహన ఉంటుంది. అందుకు తగిన కోర్సుల్లో ముందుకెళ్లి వారు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు. ఇక నిరుద్యోగులు అన్ని పోటీ పరీక్షలు రాస్తారు. కానీ ఏ ఉద్యోగం రాదు. ఎందుకంటే పోటీ పరీక్షలు రాయాలన్న కోరిక తప్ప, తప్పనిసరిగా ఉద్యోగం సాధించాలన్న కసి వారిలో ఉండదు కాబట్టి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం 2018లో వరుసగా ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తుంది. ఇప్పటికే ఉపాధ్యాయ అర్హత పరీక్షల నోటిఫికేషన్ విడుదలైంది. అందుకు అవసరమైన కోచింగ్ తీసుకోవడం, సమయాన్ని కేటాయించుకోవడం వంటివి చేయాల్సి ఉంటుంది. అందుకే ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని ముందుకెళ్తే విజయం మీదే. రేపు మాపు అంటూ వాయిదా వేయకుండా ఇప్పటి నుంచే పూర్తి సాధన ప్రారంభించాలి. పట్టుదలతో చదివి పరీక్షలకు సిద్ధం కావడానికి శిక్షణ పొందాలి. ఈ సంవత్సరం నిరుద్యోగి అనే ముద్రను విడనాడేందుకు కృషి చేస్తే, ఫలితం ఉంటుంది.

సమయం తిరిగి రాదు..



గడిచిన రోజు రద్దు చేసిన చెక్కు లాంటిది. రేపు అనేది ప్రామిసరీ నోటు వంటిది. ఈ రోజు అనేది నగదు వంటిది. చేతిలోని డబ్బును ఎలా సద్వినియోగం చేస్తామో అలాగే సమయాన్ని వినియోగించుకోవాలి. ప్రధానంగా చదువు, నిద్రకు సమయాన్ని కేటాయించుకోవాలి. సమయానికి విలువ ఇవ్వాలి. కళాశాలలకు వెళ్లే విద్యార్థులు పాఠ్యాంశాలంటే బోర్ అంటూ తరగతి గదుల నుంచి బయటకు వచ్చేస్తుంటారు. బేకరి, ఇంటర్‌నెట్ కేంద్రాల్లో సమయాన్ని గడపడం వంటివి చేస్తుంటారు. కబుర్లకు గుడ్‌బై చెప్తేనే, మన సమయాన్ని కాపాడుకోగలుగుతాం.

సాక్షి
సోమవారం
జనవరి | 1 | 2018



రు లోకం..

ఎదురుచూస్తోంది..

సానుకూల దృక్పథం



చిన్నపాటి సమస్యలకే కుంగిపోవడం మంచి లక్షణం కాదు. సమస్య వచ్చినప్పుడు సానుకూల దృక్పథంతో ఆలోచించాలి. ప్రతీ సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందన్న సంగతి మర్చిపోకూడదు. కష్టాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా మార్గాలు అన్వేషించాలి. ఆత్మీయులతో చర్చిస్తే పరిష్కారం సులభంగా గడపవచ్చు.

కాలంతోపాటు పరిగెత్తాలి..



ప్రపంచం వేగంగా మారిపోతోంది. ఆ వేగాన్ని అందుకునేందుకు మనం కూడా ఎప్పటికప్పుడు మన ఆలోచనా విధానాన్ని అప్‌డేట్ చేసుకోవాలి. నేర్చుకునే ధోరణి పెరగాలి. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ మన చుట్టూ ఉన్నవాటిపై అవగాహన పెంచుకోవాలి. సమయం లేదని, వీలుకాలేదనే సాకులను కట్టిపెట్టాలి. విషయాలు తెలుసుకోవడంలో నిరంతరం విద్యార్థిగా ఉంటేనే సక్సెస్ మీ స్వంతమవుతుంది.

ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి..



'ఆరోగ్యాన్ని మించిన ఆస్తి మరోటి లేదు. ఇప్పుడు ఆరోగ్యంగానే ఉన్నాంగా, నాకేం రోగాలు లేవు కదా... నేనెందుకు వ్యాయామం చేయాలి. నేనెందుకు ఆహార నియమాలు పాటించాలి. మనిషి అన్నవాడు అన్నింటిని తిని, ఎంజాయ్ చేయాలి.. ఇప్పుడు ఎంజాయ్ కాకపోతే మరెప్పుడు చేస్తాం' అని పలువురు అనే మాటలు వింటుంటాం. ఆరోగ్యం విషయంలో చాలా మంది నిర్లక్ష్యం చేస్తుంటారు. ఆ తర్వాత ఏదైనా ఆరోగ్య సమస్య రాగానే బెంబేలెత్తిపోతుంటారు. దీన్ని తప్పించుకునేందుకు రోజుకు ఒక అరగంటైనా వ్యాయామం చేయాలనే నిబంధన పెట్టుకోవాలి. మరి ఆలస్యమెందుకు కొత్త ఏడాదిలో దీనిని ఒక అలవాటుగా మార్చుకుందాం.

సాధ్యం కానిదేదీ లేదు...



ఏదైనా ఒక నిర్ణయం తీసుకునే ముందు దాని సాధ్యాసాధ్యాలను ఆలోచించాలి. మనకు ఇది సాధ్యం కాదు అనే ధోరణి విడనాడి, కొంచెం కష్టమైనా సరే నేను సాధించగలుగుతానని ట్రై చేయాలి. కష్టతరమైనా క్రమం తప్పకుండా చేస్తే అది అలవాటుగా మారుతుందనేది వ్యక్తిత్వ వికాస నిపుణుల అభిప్రాయం. ఇక ఈ సంవత్సరంలో తప్పకుండా నేను ఈ నియమాలను పాటిస్తాను, ఈ విజయాలను సొంతం చేసుకుంటాను. ఇది నాకు సాధ్యమవుతుందనే పాజిటివ్ ఆలోచనను మన మనస్సులోకి నూతన సంవత్సరంతో పాటు ఆహ్వానించుకుందాం.

డైరీ రాసేద్దాం..



డైరీ రాయాలని చాలా మంది కొత్త సంవత్సరంలో కొనుగోలు చేస్తారు. నెల రోజుల పాటు బాగానే రాస్తారు. రెండో నెల నుంచి ఏడాది ముగింపు వరకు డైరీలోని పేజీలు ఖాళీగానే ఉంటాయి. డైరీ రాయడం మంచి అలవాటు. ఏరోజు విషయాలను ఆరోజు డైరీలో రాసుకోవడం వల్ల, మన జ్ఞాపకాలను అక్షర రూపంలో నిక్షిప్తం చేసుకోవచ్చు. మనం చేసే తప్పులు, మనం సాధించే విజయాలు ఇలా అన్ని కూడా మన డైరీ మనకు ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటుంది. చేసిన తప్పులను మళ్లీ చేయకుండా ఉండేందుకు డైరీ మనకు మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని గుర్తించాలి.

ఒత్తిడే మన శత్రువు..




మారుతున్న కాలంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో ఒత్తిడి ఒక భాగమైంది. దీనికి తలొగ్గామో ఇక అంతే. ఒత్తిడిని మన శత్రువుగానే పరిగణించాలి. ఎప్పటికప్పుడు ఒత్తిడిని ఎదుర్కొనే వ్యూహాలు రచించాలి. దానిపై మనం పైచేయి సాధిస్తే విజయం సొంతమవుతుంది. ఇది చెప్పినంత సులభం కాకపోయినా సంకల్ప బలముంటే పెద్ద కష్టమేమీ కాదు. మంచివారితో స్నేహం చేయడం, నలుగురితో కలిసి పోవడం, పుస్తక పఠనం, యోగా, ధ్యానం.. ఇలాంటి వాటితో ఒత్తిడిని తరిమికొట్టాలి.

దురలవాట్లకు స్వస్తి..



ప్రతీ మనిషికి చెడు అలవాట్లు ఏంటో తెలుసు కానీ అలాంటి దురలవాట్లకు బానిసలుగా మారుతుంటారు. మనిషిని చెడు ఆకర్షించినంత వేగంగా మంచి ఆకర్షించదు కాబట్టి. దురలవాట్లకు దూరంగా ఉండాలని ఎన్నోసార్లు అనుకున్నా, అది కార్యరూపం దాల్చడంలో ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంటారు. ఒక్కసారే కదా.. అని పొరపాటున కూడా వాటి జోలికి వెళ్లకూడదు. ఒకవేళ వాటికి దగ్గరైతే వాటి నుంచి బయట పడడం అంత తేలిక కాదు. కాబట్టి కొత్త ఏడాదిలో వాటి జోలికి వెళ్లనని ఒట్టు పెట్టుకోవాలి. మనసును అదుపులో ఉంచుకుంటే అదేమీ అసాధ్యం కాదు. ఇవన్నీ పాటిస్తే విజయం మీ సొంతమవుతుంది. ఆల్‌ది బెస్ట్.

కష్టపడి పనిచేద్దాం...



ఈజీ మనీ కోసం చాలా మంది పాకులాడుతున్నారు. పేకాట, మట్కా, జూదం వంటి వాటి ద్వారా త్వరగా డబ్బు సాధించాలనే ఉద్ధేశ్యంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈజీ మనీ ఎప్పుడూ ఈజీగా రాదనే విషయాన్ని గ్రహించాలి. కష్టపడి సంపాదించడంలోనే తృప్తి, ఆనందం ఉంటుందనే విషయం మరవద్దు. వ్యసనాల్ని వదిలిపెట్టేందుకు నిర్ణయించుకుని, కొత్త ఏడాదిలో తీర్మానం చేసుకోవాలి. వీటి దుష్పరిణామాలు మనతో పాటు, మన కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తాయని గుర్తించాలి. ఈ బలహీనతను అధిగమించేందుకు ఇతర ఆసక్తికర అంశాలపైనే దృష్టిని నిలపాలి. చెడు అలవాట్లున్న వారికి దూరంగా ఉంటే సగం విజయం చేరుకున్నట్లే. కుటుంబంతో కలిసి టీవీ చూడడం, బయటకు వెళ్లడం, సినిమాలు, మిత్రులు, బంధువుల ఇళ్లకు వెళ్లడం చేయడం వల్ల ఈ వ్యసనాల నుంచి దూరమయ్యేందుకు అవకాశం ఉంటుందని గుర్తించాలి.





భూగర్భ గనుల్లో ఉత్పత్తి జోరు

- శ్రీరాంపూర్‌లో లక్ష్యానికి మించి నమోదు
- ఇప్పటికే 101 శాతం ఉత్పత్తి

***శ్రీరాంపూర్(మంచిర్యాల):* సింగరేణిలో ఓపెన్‌కాస్టు గనుల్లో నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం గొప్పేమి కాదు. కానీ భూగర్భ గనుల్లో నిర్దేశించిన ఉత్పత్తిని మించడం ఓ ఘట్టంగా చెప్పవచ్చు. ఇందుకు శ్రీరాంపూర్‌లోని భూగర్భగనులు ఇతర డివిజన్ గనులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.**

శ్రీరాంపూర్ డివిజన్‌లో ఎక్కువ భూగర్భ గనులు ఉన్నా ఉత్పత్తి లక్ష్యసాధనలో మాత్రం ముందుంటోంది. మొత్తం 9 గనుల్లో 8 భూగర్భ గనులు, ఒక ఓసీపీ ఉన్నాయి. భూగర్భ గనుల్లో 25 ఏళ్లుగా సాధించని ఉత్పత్తిని రెండుమూడేళ్లుగా సాధిస్తు వస్తున్నారు. భూగర్భ గనుల్లో ఉత్పత్తి ఖర్చు ఎక్కువగా ఉంటుంది. దీంతో నష్టాలు వస్తుంటాయి. అనుకున్న లక్ష్యాలను సాధించినప్పుడు ఈ నష్టాలను తగ్గించుకునే అవకాశం ఉంది. డివిజన్‌లో 2017–18 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1 నుంచి భూగర్భ గనుల్లో నిర్ధేశించిన లక్ష్యంలో 101 శాతం ఉత్పత్తి సాధించింది.

పెరిగిన ఎస్‌డీఎల్ యంత్రాల పనిగంటలు

శ్రీరాంపూర్‌లో ఆర్కే 5, 5బి, ఆర్కే 6, ఆర్కే 7, ఆర్కే న్యూటెక్, ఆర్కే 8, ఎస్సార్పీ 1, ఎస్సార్పీ 3, 3ఏ, ఇందారం 1ఏ గనులు నడుస్తున్నాయి. ఐకే 1ఏ, ఎస్సార్పీ 1 గనుల్లో ఎస్‌డీఎల్ యంత్రాలతో పాటు కొంత హ్యాండ్ సెక్షన్ నడుస్తోంది. ప్రస్తుతం డివిజన్‌లోని అన్ని గనుల్లో 74 ఎస్‌డీఎల్స్ నడుస్తున్నాయి. పాతవాటిని తొలగించి కొత్తగా 11 ఎస్‌డీఎల్స్‌ను పెట్టారు. గతంలో రోజుకు 8 గంటలు పనిచేయగా, ప్రస్తుతం 9, తొమ్మిదిన్నర గంటలు చేయిస్తున్నారు. రోజుకు ఒక ఎస్‌డీఎల్ నుంచి సగటున 1200 టన్నుల బొగ్గు రావడంతో మరోగంట పెరిగితే 1400ల టన్నుల బొగ్గు తీయవచ్చని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. నిత్యం జీఎం సుభాని సంబంధిత గని మేనేజర్లతో చర్చిస్తూ, సలహాలు సూచనలు ఇస్తున్నారు.



శ్రీరాంపూర్ డివిజన్ ముఖద్వారం

శ్రీరాంపూర్ భూగర్భగనుల్లో ఉత్పత్తి లక్ష్య శాతం వివరాలు

భూగర్భగని	2015-16 లక్ష్యశాతం	2016-17 లక్ష్యశాతం	2017-18 (డిసెంబర్ 29 వరకు)
ఆర్కే 5	117.2	185.4	111
ఆర్కే 6	113.3	118.5	111
ఆర్కే 7	115.5	103.8	100
ఆర్కే న్యూటెక్	78.1	101.2	88
ఆర్కే 8	91.7	101.4	79
ఎస్సార్పీ 1	100.5	102	130
ఎస్సార్పీ3, 3ఏ	101.8	100.2	100
ఇందారం 1ఏ	100.5	102	104

సమష్టి కృషితోనే లక్ష్యసాధన



శ్రీరాంపూర్ ఏరియాలో భూగర్భగనుల్లో ఉత్పత్తి రావడానికి అధికారులు, కార్మికుల సమష్టి కృషి కారణం. ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు పోవడంతో లక్ష్య సాధన సాధ్యమవుతోంది. బొగ్గు ఉత్పత్తితో పాటు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా గనుల ప్రభావిత భూనిర్వాసితుల పీడీఎఫ్‌లకు వోల్వో, టిప్పర్ డ్రైవింగ్, కంప్యూటర్, ఏసీ మెకానిక్, ప్లంబింగ్, హౌజ్‌వైరింగ్‌లలో శిక్షణ ఇప్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

- ఎస్‌డీఎం సుభాని, జీఎం

సింగరేణి కార్మికుల పెన్షన్ పెంచాలి

భీమారం(చెన్నూర్): బొగ్గుగనిలో పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన కార్మికుల పెన్షన్ పెంచాలని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో రిటైర్డ్ కార్మికులతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ బొగ్గుగనిలో దాదాపు ముప్పయ్యేళ్లు పనిచేసి రిటైర్డ్ ఆయన వారికి ఇప్పుడు నెలకు వెయ్యి రూపాయల లోపే పెన్షన్ వస్తోందన్నారు. 20 ఏళ్ల క్రితం నిర్ణయించిన విధానాన్ని ఇప్పుడు కూడా అమలు చేయడం సరికాదన్నారు. సింగరేణిలో కార్మికుల కోసం పోరాడుతున్న యూనియన్లు రిటైర్డ్ కార్మికుల గురించి ఎందుకు ఆలోచించడం లేదని ఆయన ప్రశ్నించారు. రిటైర్డు కార్మికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అందుకే ఉద్యమం ద్వారా వారి సమస్యను సింగరేణి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు బోనగిరి రాజిరెడ్డి, హన్మంతరావు, కుమారస్వామి, గంట్ల మాధవరెడ్డి, పానుగంటి పోచయ్యా, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి

చెన్నూర్‌రూరల్: ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముత్తరావుపల్లిలో ఇటీవల అగ్నిప్రమాదం బాధిత రైతులు రాళ్ల బండి బాపు, ప్రభాకర్ కుటుంబాలను పరామర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. తన వంతు సహాయంగా రూ.5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఆర్డీవోలతో మాట్లాడి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మైదం కళావతి, వైస్ ఎంపీపీ అంకూస్, మండల కోఆప్షన్ సభ్యుడు హసన్, ఎంపీటీసీ కోడెల రాజేశ్వరి, వార్డు సభ్యుడు బత్తుల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న మూల రాజిరెడ్డి

రాష్ట్రసాధనలో బాపు పాత్ర అనిర్వచనీయం

కోటపల్లి(చెన్నూర్): తెలంగాణ రాష్ట్ర సాధనలో కోటపల్లి జేఏసీ కన్వీనర్ కామబాపు పాత్ర అనిర్వచనీయమని తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ఆన్నారు. మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం టీజేఏసీ కన్వీనర్ పోడేటీ సంజీవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కామబాపు సంతాపసభలో ఆయన పాల్గొని నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఘనత బాపుకే దక్కుతుందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం హరితహారం పేరిట ఆదివాసీలను, పేద ప్రజల పొట్ట మీద కొడుతోందన్నారు. భారతదేశంలో అటవీ హక్కుల చట్టం ప్రకారం దున్నుకుంటున్న భూములను లాక్కోవద్దన్నారు. చట్టాలకు లోబడే ఫారెస్టు అధికారులు వ్యవహరించాలని కోరారు. దౌర్జన్యంగా ఆదివాసీల వద్ద నుండి లాక్కొన్న భూములను వారికి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి విషయాలపై ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గురిజాల రవీందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు శ్యాంసుందర్‌రావు, టీజేఏసీ జిల్లా చైర్మన్ బాబన్న, నేతకాని హక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం గోపాల్, దుర్గం నరేష్, జేఏసీ నాయకులు నారాయణరెడ్డి, సత్యనారాయణరెడ్డి, గుర్రం శ్రీనివాస్, పుప్పాల ప్రవీణ్, రాజిరెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న కోదండరాం

న్యూస్ బాక్స్

నేడు కార్మికులకు ఎస్‌ఎల్పీ ప్రమోషన్లు

శ్రీరాంపూర్(మంచిర్యాల): శ్రీరాంపూర్ డివిజన్‌లోని పలువురు కార్మికులకు సోమవారం ఎస్‌ఎల్పీ ప్రమోషన్లు అందిస్తున్నట్లు జీఎం ఎస్‌డీఎం సుభాని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏరియాలో మొత్తం 989 మందికి ఎస్‌ఎల్పీ ప్రమోషన్లు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. డిపార్టుమెంటుల్లో 47, సీఎస్పీలో 12, ఐకే 1ఏలో 81, ఆర్కే 5లో 133, ఆర్కే 6లో 95, ఆర్కే 7లో 126, ఆర్కే 8లో 51, ఆర్కే న్యూటెక్‌లో 206, ఎస్సార్పీ 1లో 64, ఎస్సార్పీ 3లో155, ఓసీపీలో 19 మందికి పదోన్నతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నస్పూర్(మంచిర్యాల): మహిళలు వృత్తి శిక్షణపొంది ఆర్థికంగా ఎదగాలని సత్య సాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌జీ. చలం అన్నారు. ఆదివారం బ్యాం కర్ల గ్రామీణ, ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ (బైరడ్) ఆధ్వర్యంలో సత్యసాయి సేవా సమితి శ్రీరాంపూర్‌లో గత 45రోజులుగా మహిళలకు అందించిన ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ముగింపు సమవేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బైరడ్ సంస్థ డైరెక్టర్లు ఏ.మేఏసు, నాగప్రసాద్, సత్యసాయి సేవా సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణకుమార్, శ్రీరాంపూర్ ఏరియా కోఆర్డినేటర్ ఎన్.రమేష్, సభ్యులు పాపిరెడ్డి, వెంకట్రావ్, సుభాష్ చందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, భాస్కర్, వీరయ్య, ప్రభాకర్, కిషోర్, నాగమణి పాల్గొన్నారు.

కళాకారులకు పుట్టిల్లు కోల్‌బెల్ట్

- కాంగ్రెస్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి గోమాస శ్రీనివాస్



బహుమతి అందజేస్తున్న శ్రీనివాస్

మందమర్రి(చెన్నూర్): కళాకారులకు పుట్టినిల్లు కోల్‌బెల్ట్ ప్రాంతమని ఇక్కడి కళాకారులు దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో రాణించారని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ ఇన్‌చార్జి, నేతకాని మహర్ రేల హక్కుల పరిరక్షణ సంఘం వ్యవస్థాపకులు గోమాస శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక సింగరేణి పాఠశాల మైదానంలో టాలెంట్ డ్యాన్స్ అకాడమి రాష్ట్రస్థాయి డ్యాన్స్, సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్‌బెల్ట్ ప్రాంతంలో కళాకారులను ప్రోత్సహించే సంప్రదాయం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కోల్‌బెల్ట్ కళాకారుల పాత్ర ఎంతో ఉందన్నారు. శివాని పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం ఎంతగానో ఆకట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకులు సునార్కర్ రాంబాబు, గ్రాండ్ మాస్టర్ జూపాక గోపి, నృత్య సమాఖ్య రాకం సంతోష్, నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం(2018)లో ఆశలు నెరవేర్చాలని, హామీలను అమలు చేయాలని సింగరేణి కార్మికులు కోరుతున్నారు. 2017లో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వారసత్వ ఉద్యోగాల(కారుణ్య) నియామకాలు చేపట్టాలని, సొంతింటి కల నెరవేర్చాలని, సంక్షేమంపట్ల శ్రద్ధ వహించాలని వేడుకుంటున్నారు.

–సాక్షి నెట్‌వర్క్



ఆశలు నెరవేరాలి

కార్పొరేటు వైద్య సౌకర్యం కల్పించాలి



తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న యాజమాన్యం, మాపిల్లల పెళ్లయ్యేంతవరకు కూడా వారికి వైద్య సౌకర్యం అందేలా చూడాలి. ఉన్నత చదువులు చదివే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఆర్థికంగా కుంగిపోవాల్సి వస్తోంది. కార్మికుల పిల్లలకు రెండో కాన్పు ఉచితంగా చేస్తున్న యాజమాన్యం పుట్టిన చిన్నారులను వైద్యం అందించక బయటకు పంపిస్తోంది.

– జక్కుల దామోదర్‌రావు, ఈపీ ఫిట్టర్, రామగుండం–3 ఏరియా

వేజ్, డిజిగ్నేషన్ ప్రొటెక్షన్ కల్పించాలి



రోడ్డు ప్రమాదంలో కింద పడి గాయాలపాలయ్యాను. చికిత్స పొంది వచ్చాక ఈపీ ఆపరేటర్ నుంచి జనరల్ మజ్దూర్‌గా డిజిగ్నేషన్ ఇచ్చారు. దీంతో ప్రతినెలా రూ. 20వేల వేతనం తక్కువగా వస్తోంది. ఇలాంటి విధానాన్ని ఎత్తివేసి వేజ్ ప్రొటెక్షన్, డిజిగ్నేషన్ ప్రొటెక్షన్ కల్పించాలి.

– కొండిళ్ల రాజమల్లు, జనరల్‌మజ్దూర్, రామగుండం–2 ఏరియా

సమస్యల పరిష్కారంపై దృష్టి నిలపాలి



1947 పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తారు. కానీ సింగరేణిలో అలా జరగడం లేదు. అందువల్లనే ఇటీవల యాజమాన్యం ప్రత్యేకంగా 'గ్రీవెన్స్ డే' పేరుతో కార్యక్రమం చేపట్టి ఫిర్యాదులను స్వీ కరించింది. కార్మికుల నుంచి ఫిర్యాదులను నిరంతరం స్వీకరించాలి. కార్మికులు, యూనియన్లతో పారిశ్రామిక సంబంధాలను మెరుగుపర్చుకోవాలి. కార్మిక సంక్షేమాన్ని పట్టించుకోవాలి. కొత్త ఏడాది యాజమాన్యం దృష్టి పెట్టాలి.

– మేరుగు రాజయ్య, ఫిట్టర్, ఎంఓసీపీ, రామగుండం–1 ఏరియా

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



సింగరేణిలో రోజురోజుకూ కార్మికుల సంఖ్య తగ్గుతోంది. ఉత్పత్తి లక్ష్యం మాత్రం పెరుగుతోంది. తక్కువ సంఖ్యలో మేమున్నా ఉత్పత్తి లక్ష్యాలను మొక్కవోని ధైర్యంతో సాధిస్తున్నాం. నూతన సంవత్సరంలో కార్మికుల చిరకాల కోరికైన సొంతింటికలను నెరవేర్చాలి. వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించాలి. సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని కుటుంబ సభ్యులందరికీ అందించాలి.

– బొప్పిశెట్టి సత్యనారాయణ, వెల్డర్, మెయిన్‌వర్క్‌షాప్, కార్పొరేట్ ఏరియా

వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి



నూతన సంవత్సరంలోనైనా వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి. గత 19 సంవత్సరాలుగా నిలిచిపోయి 2016 లో మళ్లీ తెరమీదికి వచ్చాయి. కానీ ఇప్పటిదాకా అమలు చేయడంలేదు. కనీసం ఈ సంవత్సరమైనా అమలు చేయాలి. కార్మిక కు టుంబాలు అవస్థ పడుతున్నాయి. యాజమాన్యం ఎస్‌ఎల్‌పీ అమలుచేసినట్లుగానే వారసత్వ ఉద్యోగాలు (కారుణ్యనియామకాలు) వీలైనంత త్వరగా ఇవ్వాలి.

–ఎండీ హనీఫ్, జనరల్ మజ్దూర్, వీకే–7షాఫ్ట్, కొత్తగూడెం ఏరియా

ఇల్లెందుకు పూర్వవైభవం తీసుకురావాలి



సింగరేణి పుట్టినిల్లైన ఇల్లెందు ఏరియాలో ప్రభుత్వం నూతన బొగ్గుబావులను త్వరితగతిన ప్రారంభించి పూర్వ వైభవం తీసుకురావాలి. గుండాల మండలం ప్రాంతాల్లో బొగ్గ నిక్షేపాలు అనేకంగా ఉనట్లు యాజమాన్యం గుర్తించిన విషయం విదితమే. ఆయా ప్రాంతాల్లోని భూనిర్వాసితులకు మెరుగైన పరిహారం అందించి వెంటనే గనులను ప్రారంభించాలి. నూతన గనులు వస్తేనే ఇల్లెందు ఏరియాకు మంచి భవిష్యత్ ఉంటుంది.

–సముద్రాల లక్ష్మణ్‌రావు, స్టోర్స్ కార్మికుడు, ఇల్లెందు ఏరియా

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

సీఎండీ శ్రీధర్

సింగరేణి(కొత్తగూడెం): కొత్త సంవత్సరంలో సింగరేణి మరిన్ని విజయాలు సాధించనుందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నడిమిట్ల శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. యాజమాన్యం కార్మికుల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనుందని వివరించారు. సింగరేణీయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 3 ఏళ్లలో సగటున 3 శాతం వృద్ధిరేటును సాధించిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కొత్తగా 12 గనులు రానున్నాయని, రానున్న 5 ఏళ్లకాలంలో సింగరేణి 850 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోనుందని వివరించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం కూడా అత్యుత్తమ పీఎల్ఎఫ్ సాధిస్తూ డిసెంబర్ నెలలో జాతీయస్థాయిలో 4వస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఇదే ఒరవడితో 2017–18 ఆర్థిక సంవత్సర వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కృషిచేయాలని కోరారు.

ఆస్పత్రులకు ఔట్‌సోర్సింగ్ పోస్టులు..

295 పారామెడికల్ ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): సింగరేణి సంస్థలోని ఏరియా ఆస్పత్రుల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో సిబ్బందిని భర్తీ చేయాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇప్పటి వరకు సింగరేణిలోని అన్ని భూగర్భ గనులు, ఓపెన్‌కాస్టు, కాలనీల్లో మాత్రమే ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. సింగరేణివ్యాప్తంగా ఇప్పటికే ఉపరితల పనుల తోపాటు భూగర్భ గనుల్లో అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పలు పనులు చేపడుతున్నారు. వాహనాల వినియోగం, పారిశుధ్య పనులు, గెస్ట్ హౌస్‌ల నిర్వహణ, సివిల్ పనులు, ఓబీ వెలికితీత తదితర పనులను ఇప్పటికే సింగరేణి సంస్థ ప్రైవేట్ రంగానికి అప్పగించగా ఔట్‌సోర్సింగ్ విధానంతో పనులు చేపడుతున్నారు. గతంలో సింగరేణి ఆస్పత్రుల్లో ప్రైవేట్ సిబ్బందితో పనులు చేయించగా కార్మిక సంఘాల జోక్యంతో నిలుపుదల చేసింది. తాజాగా సింగరేణి వ్యాప్తంగా 295 మంది పారామెడికల్ సిబ్బందిని ప్రధాన ఆస్పత్రులలో నియమించేందుకు రంగం సిద్ధం చేసింది. 128 మంది స్టాఫ్ నర్సులు, 15 మంది ల్యాబ్‌టెక్నీషియన్‌లు, 80 మంది వార్డు బాయ్‌లు, 45 మంది ఆయాలు, 10 మంది ఈసీజీ, టుడీఈకో, టీఎన్‌టీ, హోల్డరు టెక్నీషియన్‌లు, నలుగురు డయాలసిస్ టెక్నీషియన్‌లను, 8 మంది బ్లడ్ బ్యాంక్ టెన్నిషియన్‌లు, ఏడుగురు వెంటిలేటర్ టెక్నిషియన్లను నియమించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల నుంచి దరఖాస్తులను కూడా ఆహ్వానించింది.

వేతనాలు ఇలా..

295 మందికి తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఇచ్చిన జీఓ ప్రకారం వీరందరికి జీతాలు ఇవ్వనున్నారు. స్టాఫ్ నర్సులకు రూ. 20వేలు, ల్యాబ్ టెక్నీషియన్‌లు, ఈసీజీ, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, వెంటిలేటర్ టెక్నీషియన్‌లకు రూ. 15వేలు, వార్డు బాయ్, ఆయాలకు రూ. 12వేల చొప్పున జీతాలు ఇవ్వనున్నారు. సంవత్సర కాలానికి రూ. 6.50 కోట్లతో ఈ టెండర్లు పిలిచారు. జీజేఆర్ ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ, గార్డ్స్ మెనేజ్‌మెంట్ సర్వీసెస్, ఎస్ఎస్‌వీ క్రియేషన్ సంస్థ టెండర్లు వేశాయి.

3,157 మందికి ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్లు

కార్మికులకు నూతన సంవత్సర కానుక

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి యాజమాన్యం కార్మికులకు నూతన సంవత్సర కానుకగా సర్వీస్ లింక్‌డ్(ఎస్ఎల్‌పీ) ప్రమోషన్ ఇచ్చింది. భూగర్భ గనుల్లో పనిచేసేవారికి ప్రతీ ఏడు సంవత్సరాలకు ఒకసారి, సర్ఫేస్‌లో పనిచేసేవారికి ప్రతీ ఎనిమిదేళ్లకోసారి ఈ పదోన్నతులు ఇస్తోంది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లోని 3,157 మంది కార్మికులకు ప్రమోషన్ కల్పిస్తూ ఆదివారం యాజమాన్యం సర్క్యూలర్ జారీ చేసింది.

ఏరియా	ప్రమోషన్ పొందిన కార్మికుల సంఖ్య
కొత్తగూడెం కార్పొరేట్	63
కొత్తగూడెం ఏరియా	188
మణుగూరు	136
ఇల్లెందు	83
రామగుండం–1	400
రామగుండం–2	170
రామగుండం–3	235
భూపాలపల్లి	490
శ్రీరాంపూర్	1040
మందమర్రి	272
బెల్లంపల్లి	80
మొత్తం	3,157



గ్రంథాలయంలో నూతన సంవత్సర వేడుకలు

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల గ్రంథాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ పాఠకుల సమక్షంలో కేక్‌కట్ చేసి, స్వీట్లు పంచారు. గ్రంథాలయ సంస్థ పాఠకులు ఎవరికి వారు తోచిన విధంగా విరాళాలు వేసుకుని కొనుగోలు చేసిన పోటీ పరీక్షల పుస్తకాలను చైర్మన్‌కు అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ ప్రవీణ్ మాట్లాడుతూ బుక్‌దత్తత కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి గ్రంథాలయానికి పుస్తకాలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ విశ్వనాథం పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్

మటన్ షాపుల వద్ద బారులు



మటన్ షాపు వద్ద గుమిగూడిన జనం

దండేపల్లి: పాత సంవత్సరానికి వీడ్కోలు పల్కుతూ, కొత్తసంవత్సరానికి స్వాగతం పలికేందుకు గ్రామాల్లోని యువకులు ఆదివారం విందులు చేసుకున్నారు. ఇందుకోసం మండల కేంద్రంతో పాటు మండలం లోని మేదరిపేట, తాళ్లపేట, ముత్యంపేట గ్రామాల్లోని మటన్, చికెన్ సెంటర్ల వద్ద మాంసం కొనుగోళ్లకు ఉదయం నుంచే బారులు తీరారు. దీంతో నిర్వాహకులకు గిరాకే గిరాకీ మొదలైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు మటన్ చికెన్ సెంటర్ల వద్ద సందడి కనిపించింది. వీటితో పాటు మద్యం దుఖాణాల్లో కూడా అమ్మకాలు భారీగానే జరిగాయి.

మార్కండేయ దీక్షలు తీసుకోవాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

నస్పూర్: శ్రీ మార్కండేయ స్వామి జయంతి వేడుకల్లో భాగంగా మార్కండేయ మాలాధారణ దీక్షలు తీసుకోవాలని అంతర్జాతీయ శ్రీ మార్కండేయ స్వామి మాలధారణ దీక్షా గురుస్వామి 'పద్మకుల రత్న' చిలుక నర్సప్ప కోరారు. ఆదివారం శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే–6 పద్మశాలి భవన్‌లో శ్రీమహర్షి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురుస్వామిని ఘనంగా సన్మానించారు. అనంతరం దీక్ష కరపత్రాలను విడుదల చేశారు. శ్రీ మార్కండేయ స్వామి అందరి దైవమని, ప్రతి ఒక్కరూ మాలధారణ, దీక్ష చేపట్టాలని తెలిపారు. పద్మశాలి సంఘం కులదైవమైన మార్కండేయ దేవుడి కోసం దీక్షలు చేపట్టడం అనివార్యమన్నారు. మార్కండేయుడి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతి ఒక్క పద్మశాలి వ్యక్తి దీక్షలు చేపట్టాలని కోరారు. దీనికి అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీమహర్షి పద్మశాలి సంఘం అధ్యక్షుడు జక్కెన రాజేందర్, సభ్యులు తౌటం సమ్మయ్య, మోర విద్యాసాగర్, రమేశ్, మొండయ్య, శ్రీనివాస్, మల్లయ్య, రాజన్న, కుమారస్వామి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

జన్నారం ఎస్సైగా తహీసినోద్దీన్

జన్నారం: జన్నారం ఎస్సైగా తహీసినోద్దీన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జన్నారం ఎస్సైగా విధులు నిర్వహించిన రమేశ్‌గౌడ్ బదిలీ కావడంతో రామగుండంలో విధులు నిర్వహిస్తున్న తహీసినోద్దీన్‌ను జన్నారం ఎస్సైగా నియమించారు.

గంగిరెద్దు విన్యాసం



దండం పెడుతున్న గంగిరెద్దు

జన్నారం: సంక్రాంతి పడుగ వస్తుందంటే గ్రామాల్లో గంగిరెద్దుల కోలాహలం పెరిగిపోతుంది. యాచకులు గంగిరెద్దులను ఇంటింటికి తీసుకెళ్తూ వాటిద్వారా విన్యాసాలు చేస్తూ యాచిస్తారు. ఆదివారం మండలంలోని దేవునిగూడలో గంగిరెద్దుతో అయ్యగారికి దణ్ణం పెట్టు, అమ్మగారికి దీవెనలివ్వు, ఈ పైసలు సరిపోవని ఎద్దు తలతో ఆడ్డంగా ఆడిస్తూ రక రకాల విన్యాసాలు చేస్తూ కనిపించిన దృశ్యాన్ని 'సాక్షి' కెమెరాలో బంధించింది.

అనాథల మధ్య వేడుకలు



అనాథలకు భోజనం పెడుతున్న శ్రీనివాస్

ప్రస్తుత యువత కొత్తసంవత్సరానికి స్నేహితులతో కలిసి విందు, మందు కోసం వేల రూపాయాలను వెచ్చిస్తూ ఆనందంగా గడుపున్నారు. మంచిర్యాల పట్టణానాకి చెందిన శ్రీనివాస్ మాత్రం అనాథల మధ్య తన నూతన సంవత్సర వేడుకలను జరుపుకుని ఆదర్శంగా నిలుస్తున్నాడు.

– నర్సయ్య, మంచిర్యాల సాక్షి ఫొటోగ్రాఫర్

More transpiration leads more rainfall



Sura Satyanarayana

10th Class Special
Biology (EM)

TRANSPORTATION
THE CIRCULATORY SYSTEM

1 Mark Questions

1. **Observe the given information and answer the question.**

Student	Heartbeat	Pulse rate
Raju	72	72
Ravi	72	72

What is relationship between heartbeat and pulse rate?

A. Both Raju and Ravi's heartbeat and pulse rate equal.

2. **Write the relation between transpiration in plants and rainfall?**

A. 1) Plants release water in the form of water vapour through transpiration which helps to form clouds.
2) When air currents bring air near to clouds, it becomes fully saturated and come down as rain.
3) So more transpiration leads more rain fall.

3. **The lumen size is bigger in vein when compared with artery. Why?**

A. 1) The lumen size of veins is bigger because transportation of more blood volume without any pressure.
2) Besides, the valves occupy space inside veins.

4. **Artery walls are strong and elastic. Why?**

A. Arteries carry blood from heart to different parts of the body. Heart pumps the blood into arteries with a pressure. To withstand the increase in the pressure, the artery walls are strong and elastic.

5. **Which is the largest artery in the body? Why is it big in size?**

A. 1) The largest artery in the body is Aorta.
2) The aorta is big in size because it has to supply oxygenated blood to all the parts of the body except lungs.

Important 2 Marks Questions:

1. Write the differences between right auricle and left auricle?
2. Cockroach has open circulatory system. Why do we call it as open circulatory system? Mention any two animals that have open circulatory system?
3. After learning about blood circulatory system, what changes would you like to bring in your food habits?
4. What happens if the transpiration doesn't takes place in plants?
5. What questions do you pose to your teacher to understand "Blood clotting"?
6. If you get a chance to meet cardiologist, what questions you ask about the problems related heart?
7. Draw the block diagram of double circuit circulation.
8. After knowing about circulatory system, what precautions you would suggest to your elders about edema?


Important 4 Marks Questions

1. Examine the information given below and then write answer to the questions.

Person	Occupation	Age	B.P Reading	Remarks
Ramulu	Farmer	38	120/80	Normal B.P.
Srilatha	Housewife	62	150/120	High B.P.
Prakash	Business man	42	140/110	High B.P.
Kalpana	Teacher	35	90/70	Low B.P.

i) Is there any relation between age and blood pressure? Explain.
ii) What are the effects of high blood pressure?
iii) What are the effects of low blood pressure?
iv) What represent numerator and denominator in B.P. reading?

2. We know that roots absorb water with minerals from soil. Root hair plays an important role in absorbing water. Explain how plants absorb water through root hair.
3. If the valves in veins of the legs fail to stop the flow of blood, what could be the consequences of this failure?
4. How can you prove that the water transport through the xylem?
5. Draw a block diagram to explain single and double circulation. Write differences between them.
6. Observe the Heart diagram and answer the following questions.



i) Write the parts of A, B, C, D, E, F.
ii) Name the blood vessed that carries deoxygenated blood to chamber A
iii) Name the blood versel that carries oxygenated blood to chamber "B"

Choose the correct answer

1. The term "cardiac" refers to which organ?
1) Heart 2) Vein
3) Lymph 4) Capillary
2. On which side of the human heart is low in oxygen?
1) Left ventricle 2) Right auricle
3) Right ventricle 4) Both 1 and 2
3. Which structures of the heart control the flow of the blood?
1) Arteries 2) Veins
3) Valves 4) Capillaries
4. Which of the following opinions is correct?
1) Ravi said xylem and phloem cells are arranged one upon the other to form a tube like structure
2) John said, xylem and phloem are not separate tube like structures
3) Salma said, xylem and phloem cells connect together to form a tube like structure
4) Hari said, because of its shape xylem and phloem cells said to be tube like structures
5. An Aphid pierces its proboscis into the ___ to get plant juices.
1) Xylem 2) Phloem
3) Cambium 4) Vascular bundle
6. Heart is most important part in transport system. For smooth functioning of heart one should:
1) Take nutritious food
2) Do exercise daily
3) Habituated to smoking 4) 1, 2
7. The membrane that covers the lungs is "Pleura". The two layered membrane that covers the heart is:
1) Pleura 2) Pericardium
3) Cerebro spinal 4) Sclera
8. The word "pulmonary" refers to:
1) Heart 2) Lungs
3) Kidneys 4) Liver
9. The valves that present between right atrium and right ventricle are:
1) Bicuspid valves
2) Tricuspid valves
3) Pulmonary vales
4) Mitral valves
10. The valves that present between left atrium and left ventricle are:
1) Mitral valves
2) Tricuspid valves
3) Pulmonary valves
4) Aortic valves
11. Lower part of the legs of Raju was swollen due to overnight journey in sitting position without moving. This stage is called:
1) Hypoxia 2) Hyperemia
3) Edema 4) Clotting of blood
12. The pulse rate of children over 10 years and adults including senior citizens is:
1) 70 -10 2) 60 -110
3) 80 - 120 4) 90 - 120
13. The pulse rate of well trained adult athletes is:
1) 40 - 60 2) 60 - 100
3) 70 - 130 4) 90 - 120
14. Stethoscope was discovered by:
1) Calvin 2) Laennec
3) William Harvey 4) Landsteiner
15. The largest artery in our body is:
1) Pulmonary artery 2) Cardiac artery
3) Aorta 4) Inferior artery
16. The blood vessels which collect blood from upper parts (head) of the body are:
1) Superior vena cava
2) Inferior vena cava
3) Pulmonary veins 4) Cardiac veins
17. The whole processes of cardiac cycle is approximately completed in:
1) 0.8 sec 2) 0.9 sec
3) 0.10 sec 4) 0.11 sec
18. The liquid portion of the blood with nutrients that flows out of capillaries is:
1) Tissue fluid 2) Serum
3) Plasma 4) Trambin
19. The natural protoplasmic movements seen in amoeba are:
1) Drownian movements
2) Brownian movements
3) Peristaltic movements
4) Ciliated movement
20. The first eucoelomate animals are:
1) Platy helminthes 2) Nematy helminthes
3) Annelids 4) Arthropods
21. Open type of circulatory system is present in:
1) Cockroach 2) Earth warm
3) Humans 4) Frog

KEY

1) 1 2) 4 3) 3 4) 3 5) 2 6) 4
7) 2 8) 2 9) 2 10) 1 11) 3 12) 2
13) 1 14) 2 15) 3 16) 1 17) 1 18) 1
19) 2 20) 3 21) 1

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

టీఎస్‌పీఎస్సీ టీఆర్‌టీ
ఎస్‌జీటీ - సోషల్ స్టడీస్ ప్రత్యేకం

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు

2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
ఎ) గంగా సింధూ మైదానం
బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం

3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
బి) కొంగునాడు (తమిళనాడు)
సి) దక్షిణ తెలంగాణ
డి) వయనాడు (కేరళ)

4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
బి) కొండ చరియలు విరిగిపడటం
సి) వరదలు రావడం
డి) కరువుకాటకాలు సంభవించడం

5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
ఎ) విపత్తులు రాకుండా ఆపడం
బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
డి) పైవేవీ కావు

6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
ఎ) అల బి) ప్రమాదం
సి) సముద్రం డి) రేవు

7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
డి) పైవన్నీ సరైనవే

8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం

9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
బి) ప్రజల వలసలు పెరుగుతాయి
సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
డి) పైవేవీ కావు

10. IWMPను విస్తరించండి.
ఎ) Integrated Watershed Management Programme
బి) Internal Water Management Programme
సి) Integrated Water Maintenance Project
డి) Internal Watershed Management Project

11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
సి) లాటిన్ డి) ఇటాలియన్

12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
ఎ) భూకంప నాభి
బి) భూకంప అధికేంద్రం
సి) భూకంప ద్రోణి
డి) భూకంప పరివాహం

13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) M తరంగాలు డి) L తరంగాలు

14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) T తరంగాలు డి) L తరంగాలు

15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
ఎ) ప్రాథమిక తరంగాలు
బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
డి) చర్యశీలా తరంగాలు

16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
సి) భూకంప నాభి లోతు 300కి.మీ.-500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు

17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
ఎ) హిమ సంపాతాలు
బి) భూపాతాలు
సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
డి) పైవేవీ కావు

18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) అలూషియన్ ద్వీపాలు
బి) కాకసమ్ పర్వతాలు
సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు

19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)

20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
సి) సునామీలు డి) భూపాతాలు

21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
సి) మే 10 డి) జూన్ 27

22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
ఎ) 800 కి.మీ./గం.
బి) 500 కి.మీ./గం.
సి) 1000 కి.మీ./గం.
డి) 200 కి.మీ./గం.

23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
ఎ) ఇవా (హవాయి)
బి) హోనోలులు (హవాయి)
సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా

24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
ఎ) 2005 బి) 2006
సి) 2008 డి) 2009

25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
ఎ) హైదరాబాద్ బి) చెన్నై
సి) న్యూఢిల్లీ డి) ముంబై

26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
ఎ) సహాయక చర్యలు చేపట్టడం
బి) నియంత్రణ
సి) పునరావాసం కల్పించడం
డి) ఉపశమన చర్యలు

27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) కేంద్ర హోం మంత్రి
బి) కేంద్ర రక్షణ మంత్రి
సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
డి) ప్రధానమంత్రి

28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) ప్రమాదకరమైన పక్షి
బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
డి) శాంతి దేవత

29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
ఎ) 100 బి) 1000
సి) 10 డి) 10,000

30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
ఎ) కత్రినా బి) టిప్
సి) భోలా డి) ఐలా

31. భూకంప సముద్ర తరంగం అంటే?
ఎ) భూకంపం బి) సునామీ
సి) టొర్నెడొ డి) భూపాతం

32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
సి) భయంకరమైన ఉరుము
డి) ఉరుముల తుఫాను

33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
ఎ) 100 పైన బి) 200 పైన
సి) 300 పైన డి) 500 పైన

34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
ఎ) సునామీ బి) భూపాతం
సి) వరదలు డి) టొర్నెడొ

35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్

36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూసహజ ప్రకంపనలు
బి) అటవీ నిర్మూలన
సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం

37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
ఎ) 2000-2010 బి) 1990-2000
సి) 2005-2015 డి) 2010-2020

38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
ఎ) ఎట్నా బి) క్రాకటోవా
సి) కిలిమంజారో డి) హేల్యాకోలా

39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
ఎ) వెసూవియస్ బి) ప్యూజియామా
సి) బారెన్ డి) మానాలోవా

40. 'మధ్యదరా సముద్రపు ద్వీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
సి) నార్కొండం డి) ప్యూజియామా

41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
ఎ) ఢాకా బి) కొలంబో
సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ

42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
ఎ) యూఎన్‌వో
బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్

43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
ఎ) ఉపశమన చర్యలు
బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా

2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
ఎ) 6.0 బి) 7.0
సి) 8.0 డి) 9.0

3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
ఎ) మౌంట్ వెసూవియస్
బి) స్ట్రాంబోలి
సి) మౌంట్ కిలిమంజారో
డి) ప్యూజియామా


4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ

5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
ఎ) S తరంగాలు బి) M తరంగాలు
సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి	2) డి	3) బి	4) బి	5) ఎ

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?




గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి


కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



లెక్కించండి జవాబు: 28



వాగ్దేవి కళాశాలలో విద్యార్థుల సంబరాలు



గుడిపేట బెటాలియన్‌లో నూతన సంవత్సర కేక్ కట్ చేస్తున్న కమాండెంట్ దంపతులు మూర్తి-భారతి



జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో సంబరాల అనంతరం యువతుల సెల్ఫీ

'నూతన' వేడుకల్లో యువోత్సాహం

మంచిర్యాల జిల్లాకేంద్రంలో యువత ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలకు సిద్ధమైంది. జిల్లా కేంద్రంలోని ఆయా ప్రాంతాల్లో ఆదివారం యువతులు కేక్ కట్ చేసి ఉత్సవాలు జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు జరుపుకున్నారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ పట్టణ ప్రజలు ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా బేకరీలు, వైన్ షాప్‌లు, చికెన్ సెంటర్లు కళకళలాడాయి.

బెటాలియన్‌లో..

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ దంపతులు మూర్తి–భారతిలు బెటాలియన్ ఆవరణలో సిబ్బంది మధ్య కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అర్ధ రాత్రి వరకు కొనసాగాయి.

రైతులకు అండగా నిలుస్తాం

- టీజేఏసీ చైర్మన్ కోదండరాం
- రైతుల రిలే దీక్ష శిబిరం సందర్శన



రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న జెఏసీ చైర్మన్ కోదండరాం

భీమారం(చెన్నూర్): 83 రోజులుగా భూసమస్యపై భీమారంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టిన దీక్షా శిబిరాన్ని ఆదివారం టీ జేఏసీ చైర్మన్ కోదండరాం సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ భూములు కల్గి ఉన్నా ఎందుకు పట్టాలు పొందలేదనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కోదండరాం మాట్లాడుతూ పూర్తి విషయాలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో జేఏసీ నాయకులు గురిజాల రవీందర్‌రావు, కొమ్ము అశోక్‌యాదవ్, కట్కూరి ప్రకాశ్ రెడ్డి ఉన్నారు.

గొల్ల కుర్మల అభ్యున్నతికి కృషి

మంచిర్యాలక్రైం: రాష్ట్రంలోని గొల్లకుర్మల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అద్యక్షుడు బండి సదానందం అన్నారు. ఆదివారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ యాదవుల అభివృద్ధికి 5,833 గొర్రెల యూనిట్లను మంజూరు చేశారని, ఇప్పటికే 4200 యూనిట్లను అందించారన్నారు. రూ.కోటితో గొల్ల కుర్మల సంక్షేమానికి నిధిని ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం సతీశ్‌యాదవ్, మల్లెత్తుల నరేశ్, జిల్లా అధికార ప్రతినిధి ప్రభాకర్, కార్యదర్శి నాగయ్య, చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు మల్లేశ్, శంకర్, రమేశ్, బండారి ప్రసాద్, కిష్టయ్య, వెంకన్న, కన్నయ్య, తిరుపతి, అంబటయ్య, సురేశ్, శేఖర్, నరేశ్, శ్రీనివాస్, రాజయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు బండి సదానందం

గొల్లవాగు ప్రాజెక్టు నీటిని కొత్త చెరువులో నింపాలి



గొల్లవాగు ప్రాజెక్టును పరిశీలిస్తున్న పరిరక్షణ వేదిక కన్వీనర్ ప్రతాప్

భీమారం(చెన్నూర్): మంచిర్యాల జిల్లా భీమారం వద్ద గల గొల్లవాగు ప్రాజెక్టు నుంచి సమీపంలోని కొత్తచెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని నింపితే వందలాది ఎకరాలు సాగులోకి వస్తాయని ప్రాణహిత పరిరక్షణ వేదిక కన్వీనర్ కెవీ.ప్రతాప్ అన్నారు. ఆదివారం పరిరక్షణ బృందం సభ్యులు గొల్లవాగు ప్రాజెక్టు, కొత్తచెరువును సందర్శించారు. అనంతరం ప్రతాప్ మాట్లాడుతూ గొల్లవాగు ప్రాజెక్టుకు అత్యంత సమీపంలో కేవలం 800 మీటర్ల దూరంలో కొత్త చెరువులో నీళ్ల లేక పొలాలు బీడుగా మారుతున్నాయన్నారు. ఈ విషయం ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదన్నారు. గొల్లవాగు ప్రాజెక్టు నుంచి నీటిని కొత్త చెరువులో నింపాలని దీని వల్ల సమీపంలో బీడు భూములు సస్యశ్యామలమవుతాయని ఆయన పేర్కొన్నారు. కాగా కొత్తచెరువులో నీటిని నింపే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని ప్రతాప్ పేర్కొన్నారు. ఇందులో నీటి సంఘం నాయకులు పోటు శశిధర్‌రెడ్డి, వెదిరె రవీందర్ రెడ్డి, పోటు రాజేశ్వర్ రెడ్డి, కాటారపు తిరుపతి ఉన్నారు.

3న మూడు జిల్లాల అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

చెన్నూర్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 3న మూడు జిల్లాల స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలను సేజ్ పాఠశాల, గురుకృప స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కారెంగుల రామయ్య, కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రాలను వెంట తీసుకు రావాలని పేర్కొన్నారు. 3న ఉదయం 9 గంటలకు పీఈటీ దాసరి మల్లేశ్, గురుకృపా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీఏ ప్రకాశ్‌రావులకు రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జనవరి 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

నిర్మల్‌రూరల్: పోలీసు వ్యవస్థను పటిష్టం చేసిన ప్రభుత్వం రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిరక్షణకు కృషి చేస్తోందని రాష్ట్ర గృహనిర్మాణ, దేవాదాయ, న్యాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నా రు. జిల్లా కేంద్రంలోని రూరల్‌పోలీస్‌స్టేషన్‌లో ఏర్పా టు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ జిల్లా శిక్షణ కేంద్రాన్ని ఆదివారం కలెక్టర్, ఎస్పీలతో కలిసి మంత్రి ప్రారంభించారు. తొలుత మంత్రి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిర్మల్‌కు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ మంజూరైందని, త్వరలో హోంశాఖ మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. సీసీ కెమెరాల నిర్వహణకు రూ.3.50లక్షలను ఏసీడీపీ నిధుల నుంచి మంజూరు చేస్తానన్నారు. కలెక్టర్ ఎం.ప్రశాంతి మాట్లాడుతూ.. పోలీస్‌శాఖలో మహిళా విభాగం బలోపేతం చేసేందుకు కృ షి చేయాలన్నారు. ఎస్పీ విష్ణు ఎస్ వారియర్ మాట్లాడుతూ.. పోలీసుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిర్మల్ పట్టణంలోని అన్ని సీసీ కెమెరాలను కమాండ్ కంట్రో ల్ కేంద్రం ద్వారా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. అడిషనల్ ఎస్పీ దక్షిణమూర్తి, ఎఫ్‌ఏసీఎస్ చైర్మన్లు రాంకిషన్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్, డీఎస్పీ మనోహర్‌రెడ్డి, సీఐలు జీవన్‌రెడ్డి, జాన్‌దివాకర్, ఎస్సైలు పాల్గొన్నారు.

బతుకు అడ్డా..!



అడ్డాపై కూలీలు

పొట్ట చేతపట్టుకుని ఉన్న ఊళ్లో ఉపాధి దొరకక.. పట్నం బాట పట్టిన వారు కొందరు. జిల్లాకేంద్రం కదా కైకిలి బాగా పడుతదని ఆశపడ్డవారు మరికొందరు. ఉదయం 7 గంటలకే అడ్డా మీదికొచ్చారు. వాళ్ల కళ్లల్లో పని దొరుకుతుందేమోనన్న ఆశ.. ఆ ఆశ వచ్చిపోయే వాహనదారుల్ని చూస్తోంది. ఒక్క వాహనమైనా ఆగితే బాగుండని! అంతలో ఒక్క ద్విచక్ర వాహనం వారి అడ్డా వద్ద ఆగింది. క్షణాల్లో ఆ బైక్ చుట్టూ కూలీలు గుమిగూడారు. ఇలా నిత్యం ఎంతో మంది కూలీలు పొట్ట చేత పట్టుకుని పని కోసం అడ్డా మీదికొస్తున్నారు. గురువారం మంచిర్యాల జిల్లాకేంద్రంలోని అడ్డాలో పని కోసం వేచి చూస్తున్న కూలీల చిత్రాన్ని 'సాక్షి' క్లిక్‌మనిపించిందిలా..

- గెల్లు నర్సయ్య,
సాక్షి ఫొటోగ్రాఫర్, మంచిర్యాల



బావిని పూడ్చండి



భీమారం: మండలంలోని ఆరెపల్లి నుంచి కుందారం వెళ్లే రహదారి పక్కనే బావి ప్రమాదకరంగా ఉంది. ఈ దారి గుండా ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారు. గత కొన్నేళ్ల నుంచి ఈ బావి నిరుపయోగంగా మారింది. ఏ ప్రమాదం జరగకముందే అధికారులు బావిని పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్ నెంబర్ : 8790811433

వ్యాయామంతోనే ఆరోగ్యం

- ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ సాధన
- నాలుగేళ్ల క్రితం ఏర్పాటైన అసోసియేషన్



మైదానంలో వాకింగ్ చేస్తున్న క్రీడాకారులు, వాకర్స్



యోగాలో శిక్షణ ఇస్తున్న ట్రైనర్ గోవర్ధన్

చెన్నూర్: పట్టణానికి చెందిన ఉద్యోగులు, వ్యాపారులు, ప్రతీరోజు వ్యాయామం చేస్తున్నారు. గత నాలుగేళ్ల క్రితం వీరు వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం వేళల్లో వీరు వ్యాయామం చేస్తున్నారు. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు వాకింగ్, యోగా చేస్తున్న వీరిని సాక్షి ఆదివారం పలకరించింది. శరీరానికి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ప్రతినిత్యం యోగా, తదితర సాధన చేస్తున్నామని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి బాపు, మేకల రామస్వామి తెలిపారు. యోగా ట్రైనర్ కర్రు గోవర్ధన్‌తో సాధన చేయిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత వాకింగ్, రన్నింగ్ చేస్తూ ఆరోగ్యంగా ఉంటున్నారు. వాకింగ్ చేయడం పలువురు ఆసక్తిచూపుతున్నారు.

ఉదయం దినచర్యగా మారింది



ఉదయం గ్రౌండ్‌కు రావడం దినచర్యగా మారింది. నేను వ్యాపారంలో బిజీగా ఉంటా. నాలుగేళ్ల క్రితం వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నాం. అప్పటి నుంచి యోగా, శారీరక వ్యాయామం చేయడం అలవాటు చేసుకున్నా. రోజు వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉన్నాను. యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తోంది.

- ఖాలీల్, వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు, చెన్నూర్

క్రీడాకారులకు శిక్షణ



ఉద్యోగ పదవీ విరమణ పొందిన వ్యాయామం, క్రీడలపై మక్కువ తగ్గలేదు. గురుకృపా స్పోర్ట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. వాకర్స్, క్రీడాకారులతో మైదానం కళకళలాడుతుంది. విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, వ్యాపారులు యోగా, వాకింగ్ చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తాం.

- కారెంగుల రామయ్య, గురుకృపా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నూర్

పాలవర్తక సంఘం కార్యవర్గం ఎన్నిక



సంఘం సభ్యులు వీరే..

రామకృష్ణాపూర్: పాలవర్తక సంఘం మందమర్రి మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం రామకృష్ణాపూర్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా వీరమల్ల రాజయ్య, ఉపాధ్యక్షుడిగా ఫిరోజ్, ప్రధాన కార్యదర్శిగా లింగమూర్తి, కోశాధికారిగా కుమారస్వామి, కార్యదర్శులుగా ఐట్ల శ్రీనివాస్, మంచికట్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా బొలిశెట్టి స్వరూప, అత్తి రవిలను ఎన్నుకున్నారు. సభ్యులుగా మరో తొమ్మిది మందిని ఎన్నుకున్నారు.

టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడిగా రాకేశ్‌గౌడ్



నియామకపత్రం అందజేస్తున్న విప్

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేటకు చెందిన బుర్ర రాకేశ్‌గౌడ్‌ను టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియామిస్తూ ఆదివారం ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు నియామకపత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలో టీఆర్‌ఎస్వీని బలోపేతం కోసం రాకేశ్ కృషి చేస్తారనే నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినట్లు విప్ తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పోలీసుల విస్తృత తనిఖీలు

భీమారం: భీమారంలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు ఆదివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆవిడం రోడ్డు, ఆరెపల్లి రోడ్డుతోపాటు మంచిర్యాల–చెన్నూరు జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేశారు. వాహన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. అనంతరం డ్రంకెన్ డ్రైవ్ పరీక్ష చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై పాడి రాజిరెడ్డి హెచ్చరించారు. సత్తయ్య, సంపత్, రవి, జీవన్ ఉన్నారు.



డ్రంకెన్ డ్రైవ్ పరీక్ష చేస్తున్న పోలీసులు

ఏబీవీపీ నూతన పట్టణ కమిటీ ఎన్నిక

మందమర్రి: ఏబీవీపీ నూతన పట్టణ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. బాగ్ కన్వీనర్‌గా బచ్చలి ప్రవీణ్‌కుమార్, కోకన్వీనర్‌గా వేముగంటి శ్రీహర్షను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ప్రవీణ్‌కుమార్, శ్రీహర్ష తెలిపారు.



బచ్చలి ప్రవీణ్‌కుమార్



వేముగంటి శ్రీహర్ష

అక్రమ మొరం తవ్వకాలు ఆపాలి

కోటపల్లి: మండలంలోని కొల్లూరు పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 244 అసైన్డ్ భూముల్లో అక్రమంగా తరలిస్తున్న మట్టి, మొరం తవ్వకాలు వెంటనే ఆపాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగుల సీతారాంరెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్నవారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో కాంట్రాక్టర్ మట్టి తవ్వకాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి సేఫ్ నిధులు రూ.56 లక్షలతో 63వ జాతీయ రహదారి కొత్త దేవులవాడ నుంచి పాత దేవులవాడ వరకు బీటీ రోడ్డు మంజూరు కాగా, ఆ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ ధనార్జనే ధ్యేయంగా పనులు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై సింగరేణి జీఎం, క్వాలిటీ కంట్రోలర్ ఆథారిటీకి త్వరలో ఫిర్యాదు చేస్తానని తెలిపారు.



మన చెన్నూర్

సాక్షి మంచిర్యాల

సోమవారం | జనవరి | 1 | 2018

వెండితెర



మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
హలో
ఏషియన్ శ్రీనివాస –
ఎంసీఏ, (మిడిల్ క్లాస్ అబ్బాయి)
లక్ష్మి – టైగర్ జిందా హై
మయూరి – విక్రం 10
తిరుమల(స్క్రీన్–1)(సీసీసీ)–
హలో
దేవి(స్క్రీన్–2)(సీసీసీ) –
ఎంసీఏ, (మిడిల్ క్లాస్ అబ్బాయి)

కూలిన గోడలు

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పై అంతస్తులో రెండు వైపులా గోడలు కూలి ప్రమాదక రంగా మారాయి. దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారు. గోడలు కూలి ఏడాది గడుస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. కళాశాల యాజమాన్యం పట్టించుకోని పై అంతస్తులో రెండు వైపులా కూలిన గోడలు మళ్లీ నిర్మాణం చేయిం చాలని విద్యార్థులు కోరుతున్నారు.



కళాశాల పైఅంతస్తు భవనంలో మరో వైపు కూలిన గోడ

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

మందమర్రిరూరల్: మండలంలోని ఆదిల్‌పేట్ గ్రామంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఇంతియాజ్ అహ్మద్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దేవుని చిత్ర పటాలకు దీపం ముట్టించి పాగిడి భీమయ్య, ఆయన భార్య కూలీ పనికెళ్లారని, తర్వాత దీపం ఇంట్లో పరదాకు అంటుకుని ఇల్లు తగలబడిందన్నారు. లక్ష రూపాయల ఆస్తినష్టం వాటిల్లింది.

రిటైర్డు కార్మికుడికి సన్మానం

తాండూర్: బెల్లంపల్లి ఏరియా బీపీఏ ఓపీ–2 ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన కార్మికుడికి ఆదివారం సన్మానం జరి గింది.గని ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఓసీపీ మేనేజర్ ఉద్యోగ విరమణ చేసిన ఎలక్ట్రిషన్ కార్మికుడు పి.జ్ఞాన దేవ స్వామి దంపతులను అధికారులు సత్కరించారు. మేనేజర్ రమేశ్ డెప్యూటీ మేనేజర్ కె.శ్రీనివాస్ ఉన్నారు.

ఘనంగా న్యూఇయర్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న విద్యార్థినులు

కోటపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెన్నూర్ రూరల్ సీఐ బొల్లం రమేశ్, ఎస్సై వెంకన్న మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల్లో హెచ్‌ఎం సూర్యాదాస్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సమస్యల పరిష్కారానికే జనమైత్రి



మాట్లాడుతున్న ఎస్సై రాజిరెడ్డి

భీమారం: సమస్యల పరిష్కారానికే పోలీస్ జనమైత్రి నిర్వహిస్తున్నట్లు ఎస్సై పాడి రాజిరెడ్డి తెలిపారు. మండలంలోని మద్దికల్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన జనమైత్రి పోలీస్ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలకు గొడవలు పడొద్దని సూచించారు. పోలీసులు రవి, జీవన్ పాల్గొన్నారు.





కోతుల స్వైరవిహారం

జైపూర్: మండలంలో కోతులు స్వైరవిహారం చేస్తున్నాయి. గత నాలుగేళ్ల క్రితం పదుల సంఖ్యలో ఉన్నకోతులు రోజురోజు వందల సంఖ్యలోకి పెరిగిపోయాయి. జైపూర్, ఇందారం, రామారావుపేట, టేకుమట్ల, పెగడపల్లి గ్రామాల్లో కోతుల బెడద ఎక్కువైంది. రోడ్లపై వెళ్లే ప్రజలు, విద్యార్థులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. కోతుల బెడద నివారించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు పలువురు కోరుతున్నారు.

అయ్యప్ప మండల పూజకు ఏర్పాట్లు

రామకృష్ణాపూర్: పట్టణంలోని గణపతి దేవాలయంలో సోమవారం నిర్వహించనున్న అయ్యప్ప మండల పూజకు అన్ని ఏర్పాట్లు చేశారు. గత 27 ఏళ్లుగా నూతన సంవత్సరం రోజున అయ్యప్ప భక్తులు ఒకరికొకరు శుభాకంక్షలు తెలుపుకోవడంతో పాటు మండల పూజ ఘనంగా నిర్వహించటం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో గురుస్వామి కృష్ణమూర్తి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మండల పూజా మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.



మండల పూజకు సిద్ధమైన గణపతి దేవాలయం

పోచమ్మకు పూజలు

నెన్నెల: 2017 సంవత్సరం ముగింపులో భాగంగా కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్ జీపీ పరిధిలోని ఎల్లారం పోశమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు, యువత తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. బెల్లంపల్లి, మంచి ర్యాల, మందమర్రి, గోదావరిఖని సుదూర ప్రాంతాల నుంచి వచ్చి కోళ్లు, మేకలు బలిచ్చారు. కుటుంబ సభ్యులతో సంబరాలు చేసుకున్నారు.



జాతీయస్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపిక



బెల్లంపల్లి: బెల్లంపల్లి బజారు ఏరియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.సాయి పల్లవి జాతీయ స్థాయి క్యారమ్స్ సబ్ జూ నియర్స్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైంది. పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న సాయి పల్లవి ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించింది.జాతీయ స్థాయి పోటీల్లో సాయి పల్లవి అండర్ –14 విభాగంలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటుంది. జనవరి 2 నుంచి 5వ తేదీ వరకు మహారాష్ట్రలోని ముంబ యి నగరంలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి సాయి పల్లవి ఆదివారం బెల్లంపల్లి నుంచి బయలు దేరి వెళ్లింది. సాయి పల్లవిని ప్రధానోపాధ్యాయురాలు భారతి, క్యారమ్స్ అసోషియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజన్న, పీఈటీ ఎస్కే రాజ్‌మహ్మద్ ఘనంగా సాగ నంపారు.



హలో సాక్షి..

బెల్లంపల్లి (ఆర్‌సీ) : 9701909596
తాండూర్ : 9440938410
కాసిపేట : 9491466824
నెన్నెల : 9908762003
వేమనపల్లి : 9951984959
బెల్లంపల్లి రూరల్ : 8106018543
భీమిని : 9989745832

ఆనంద కేళి.. సంవత్సరాది

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునేందుకు ప్రజలు ఉత్సాహం వ్యక్తం చేశారు. ఉదయం నుంచే బేకరీలు, వైన్స్‌లు సందడిగా కనిపించాయి. ఒకపక్క స్నేహితులకు సందేశాలు పంపిస్తూనే యువత విందులతో కనువిందు చేసుకున్నారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉత్తేజపరుస్తూ సంతోషంగా గడిపారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజల ఆనందహేళి.. నూతన సంవత్సర జాలి.



మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్

బెల్లంపల్లి: బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి .సరిగ్గా అర్ధరాత్రి 12 గంటల సమయం దాటగానే యువకులు , విద్యార్థులు కేరింతలతో కేక్ కట్ చేసి2017సంవత్సరానికి వీడ్కోలు పలికి , 2018 సంవత్సరానికి ఘనస్వాగతం పలికారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మహిళలు, చిన్నారులు కూడా మేల్కొని ఉండి కొత్త సంవత్సరాన్ని ఆప్యాయంగా ఆహ్వానించారు.యువకులు రోడ్లపైకి వచ్చి చిందులు వేశారు. వీధులలో కలియ తిరిగి సంబరాలు చేసుకున్నారు. కేక్‌ను ముఖానికి పూసుకుని వేడుకలను వైభవంగా నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల్లో అందరూ పాల్గొని హాయిగా గడిపారు.

జోరుగా..హుషారుగా

నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం కోసం జోష్‌గా గడిపారు.సాయంత్ర నుంచే యువకులు విందులు ఏర్పాటు చేసుకున్నారు.ఇళ్లలో ప్రత్యేకంగా వంటలు చేయించుకుని తనివితీరా ఆరగించారు. ప్రత్యేకంగా మటన్ ,చికెన్‌లతో తీరైన వంటలు చేయించుకుని ఆనందంగా గడిపారు. ముందస్తుగానే మద్యం తీసుకువచ్చి సేవిస్తూ హుషారుగా చిందులు వేశారు.ఆటపాటలతో ఉల్లాసంగా గడిపి కొత్త సంవత్సరాన్ని పసందుగా చేసుకున్నారు. ఇంటిల్లిపాది సంతోషాలతో విందులు చేసుకున్నారు.

అమ్మకాల జోరు..

కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లి , తాండూర్, కాసిపేట ,ఇతర ప్రాంతాలలో పెద్ద ఎత్తున మద్యం ,మటన్, చికెన్ ,కేక్‌ల అమ్మకాలు ,కొనుగోళ్లు జరిగాయి. బ్రాందిషాపుల వద్ద చాలా చోట్ల మద్యం కొనుగోలుకు మద్యం ప్రియులు బారులు తీరి కనిపించారు.హోటళ్లలో ప్రత్యేక వంటలు చేసి యువతను ఆకర్శించారు.డిస్కౌంట్ ప్రకటించిన విక్రయాలు జరిపారు.ఏదిఏమైనా నూతన సంవత్సర వేడుకలు అత్యంత జోష్‌గా జరిగాయి.ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జ రగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

చెత్త తొలగించరూ..



బెల్లంపల్లి: బెల్లంపల్లి పాత బస్టాండ్ నుంచి క్రాస్ రోడ్ నుంచి శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలకు వెళ్లే మార్గంలో రోడ్డుపై చెత్తా చెదారం పేరుకుపోయింది.రోజులు గడుస్తున్నా చెత్తను ఏమాత్రం ఎత్తి పారేయించడం లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో దుర్వాసన వస్తోంది. రోడ్డు వెంట రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా నిద్రమత్తు వీడి మున్సిపల్ అధికారులు పారిశుధ్యంపై దృష్టి సారించాలి. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9701909596

న్యూస్ బాక్స్

నిలిచిపోయిన నెట్‌వర్క్

తాండూర్: మండలంలో ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి.ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కంపెనీల నెట్‌వర్క్‌లు పని చేయలేదు. ఆదివాసీలు, లంబాడాల మధ్య సాగుతున్న ఘర్షణల మధ్య డిసెంబర్ 31ని పురస్కరించుకుని ముందస్తు జాగ్రత్తగా నెట్‌వర్క్‌లను నిలిపి వేశారు. దీంతో అత్యవసరంగా ఆన్‌లైన్ సేవలు పొందే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాట్సాప్, ఫేస్‌బుక్ పనిచేయక స్మార్ట్ ఫోన్‌లు వెలవెలపోయాయి.

వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి

వేమనపల్లి: ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని నీల్వాయి ఎస్సై భూమేశ్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ప్రజలనుద్దేశించి మాట్లాడారు. వేడుకల్లో భాగంగా మద్యం తాగి రోడ్డుపై వాహనాలు నడిపితే కేసు నమోదు చేయాల్సి వస్తుందన్నారు. వేమనపల్లి, నీల్వాయి, కేతనపల్లి గ్రామాల్లో రోడ్లపై తనిఖీలు నిర్వహించారు. మందుబాబులకు పలు సూచనలు చేశారు. మద్యం తాగి బయటకు రావద్దని సూచించారు.

రోగులకు పండ్లు అందజేత



పండ్లు అందజేస్తున్న సభ్యులు

బెల్లంపల్లి: బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఆదివారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో పండ్లు, అల్పాహారం అందజేశారు.కొలిపాక రుచిత, లక్ష్మీనారాయణ దంపతుల కుమారుడు కల్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రోగులకు పండ్లు , అల్పాహారం ప్రదానం చేశారు. అనంతరం కాల్‌టెక్స్ ఏరియాలో ఉన్న అమ్మ అనాథ శరణాలయంలో కూడా చిన్నారులకు పండ్లు, పాలు అందించారు. కార్యక్రమంలో జనహిత సేవా సమితి నిర్వాహకులు ఆడేపు సతీశ్, ఇప్ప రవి, సభ్యులు వినయ్‌కుమార్, సదానందం, చందు,రామ్ ,సంపత్ , మల్లేశ్, వెంకటేశ్, చారి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపిక



బెల్లంపల్లి: బెల్లంపల్లి బజారు ఏరియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.సాయి పల్లవి జాతీయ స్థాయి క్యారమ్స్ సబ్ జూ నియర్స్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైంది. పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న సాయి పల్లవి ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించింది.జాతీయ స్థాయి పోటీల్లో సాయి పల్లవి అండర్ –14 విభాగంలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటుంది. జనవరి 2 నుంచి 5వ తేదీ వరకు మహారాష్ట్రలోని ముంబ యి నగరంలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి సాయి పల్లవి ఆదివారం బెల్లంపల్లి నుంచి బయలు దేరి వెళ్లింది. సాయి పల్లవిని ప్రధానోపాధ్యాయురాలు భారతి, క్యారమ్స్ అసోషియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజన్న, పీఈటీ ఎస్కే రాజ్‌మహ్మద్ ఘనంగా సాగనంపారు.

ఎల్లారానికి తరలిన భక్తులు



మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

నెన్నెల: కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లారం పోశమ్మ ఆలయానికి ఆది వారం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. 2017 సంవత్సరం ముగింపులో భాగంగా అధిక సంఖ్యలో యువత కూడా వచ్చి పోశమ్మ మొక్కులు తీర్చుకొని అక్కడనే సహపంక్తి భోజనాలు చేశారు. బెల్లంపల్లి, మంచిర్యాల, మందమర్రి, గోదావరిఖని సుదూర ప్రాం తాల నుంచి వచ్చి కోళ్లు, మేకలు బలిచ్చి ఇంటిల్లిపాదిని చల్లంగా చూడాలని వేడుకున్నారు. కుటుంబ సభ్యులతో సంబరాలు చేసుకున్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



హలో
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీఏ
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీఏ
వెంకటరమణ
(కాగజ్‌నగర్)11.00,2.00,
6.00, 9.00



చెట్టుపై రావి మొక్క

బెల్లంపల్లి: బెల్లంపల్లి ఫారెస్ట్ డివిజనల్ అధికారి (ఎఫ్‌డీఓ) వసతి గృహం ఆవరణలో పెరిగిన ఓ వృక్షంపై రాగి మొక్క ఏపుగా పెరుగుతోంది. భూమి మీద పెరగాల్సిన మొక్క ఏకంగా వృక్షంపై పెరుగుతుండటంతో అందరి దృష్టి ఆ మొక్కపైనే పడుతోంది. ఎఫ్‌డీవో వసతి గృహానికి వచ్చిన ప్రతి ఒక్కరూ ఆ మొక్కనే చూస్తూ ఉండి పోతున్నారు. ఒకింత ఆశ్చర్యానికి గురవుతున్నారు. నీటి తడులు లేకుండానే ఎంచక్కా చెట్టు పై మొక్క ఎదుగడం నిజంగా ఆశ్చర్యమే కదూ.

పేదలకు వైద్య సేవలు అందించాలి

బెల్లంపల్లి: నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని బెల్లంపల్లి ఏసీపీ వి.బాలుజాదవ్ తెలిపారు. ఆదివారం మండలంలోని తాళ్ల గురిజాల గ్రామంలో మ్యాక్స్‌క్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఏసీపీ మాట్లాడుతూ సామాజిక బాధ్యతను ఆసుపత్రులు నిర్వహించాలన్నారు. పేదలకు వైద్య సేవలు ఉదార స్వభావంతో అందించాలన్నారు. గ్రామీణులు ఆధునిక వైద్య సేవలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. వ్యాధి నిర్ధారణ చేయించుకుని సత్వరంగా వైద్యం చేయించుకోవాలన్నారు. జాప్యం చేయడం వల్ల వ్యాధి ముదిరి ప్రాణాపాయం ఏర్పడుతుందని తెలిపారు. పల్లె ప్రాంతాల్లో విస్తారంగా వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజారోగ్యాన్ని కాపాడటానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం దాదాపు 200 మందిని పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో తాళ్లగురిజాల ఎస్సై కిరణ్‌కుమార్, గురిజాల సర్పంచ్ దుగుట తిరుపతి, ఎంపీటీసీ చీకటి సత్యానారాయణ, మ్యాక్స్‌క్యూర్ ఆసుపత్రి ఇన్‌చార్జి గుర్రం కిరణ్, పీఆర్వో అబ్దుల్ కలీమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ బాలుజాదవ్

జోరుగా కేక్‌ల అమ్మకాలు

తాండూర్: తాండూర్ మండల కేంద్రంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్‌ల అమ్మకాలు జోరుగా సాగాయి. పోటాపోటీగా కేకులు తయారు చేసి వ్యాపారులు అమ్మకానికి పెట్టారు. తాండూర్ మండల కేంద్రం ఐబీ ప్రాంతంలో వరుసగా వ్యాపారులు షామియానాలు ఏర్పాటు చేసి కేక్‌లను విక్రయానికి పెట్టారు. తాండూర్ చుట్టు పక్కల ప్రాంతాల నుంచి గ్రామీణులు వచ్చి కేక్‌లను కొనుగోలు చేయడం కనిపించింది. యువకులు కేక్‌ల కొనుగోలుకు ఆసక్తి కనబర్చారు.


అమ్మకానికి పెట్టిన కేకులు

సుప్రియకు ఆర్థికసాయం

బెల్లంపల్లి: జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన జాడి సుప్రియకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రవీణ్ రూ.10 వేలు నగదును అందించి శాలువా కప్పి సన్మానం చేశారు.ఇటీవల నిర్వహించిన 3వ తెలంగాణ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సుప్రియ అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ శ్రేణిలో నెగ్గి బంగారు పతకం సాధించింది. జనవరి 13, 14 తేదీల్లో కోల్‌కతలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది.గ్రామీణ ప్రాంతంలో పుట్టి పట్టుదలతో కరాటే నేర్చుకుని రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చడం పట్ల ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు సముద్రాల శ్రీనివాస్, నెల్లి రమేశ్, భీమ శంకర్, డి. భాస్కర్, రమేశ్ పాల్గొన్నారు.


నగదు అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్

లీకేజీలు అరికట్టండి

భీమిని: కన్నెపల్లి మండలంలోని మాడవెల్లి గ్రామంలో వాటర్‌ట్యాంకు నీళ్లు లీకై ఎస్టీ కాలనీకి వెళ్లే రోడ్డు బురదమయంగా మారింది. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఆవరణ ముందు బురదమయంగా మారి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు పంటలు పండించిన ధాన్యాన్ని ఎస్టీ కాలనీకి ఎడ్లబండ్ల ద్వారా తరలించడానికి ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఎడ్లబండ్లు ఆ బురదలో కూరుకుపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్యాంకు లీకేజీని అరికట్టి ఎస్టీ కాలనీకి వెళ్లే రోడ్డులో ఉన్న బురదను తొలగించాలని పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.


లీకేజీతో బురదమయంగా మారిన రోడ్డు

జోన్‌గైడ్

రాజారం అడవిలో జంతుగణనకు ఏర్పాట్లు


సర్వే చేస్తున్న అధికారులు

వేమనపల్లి: రాజారం అటవీ ప్రాంతంలో జంతు గణనకు కొంత ఏరియాను అటవీ అధికారులు గుర్తించారు. కుశ్నపల్లి అటవీ రేంజ్ అధికారి అప్పలకొండ ఆదేశాలలతో గత మూడు రోజులుగా ఆ ప్రాంతంలో తిరిగి సర్వే చేపడుతున్నారు. రెండు కిలోమీటర్లు ట్రయల్‌లైన్‌గా, 5 కిలోమీటర్లు టాంజెక్ట్ లైన్‌లను జీపీఎస్ మిషన్‌తో కొలతలు చేశారు. ఈ ప్రాంతంలోకి వచ్చే అటవీ జంతువుల పాదముద్రలు, పెంటికలను బట్టి ఏ జాతికి చెందిన ఎన్ని జంతువులు సంచరిస్తున్నాయనే విషయాన్ని ధ్రువీకరించవచ్చని ఎఫ్ఎస్‌వో జ్ఞానేశ్వర్ తెలిపారు. ఆయన వెంట ఎఫ్‌బీవోలు అనిల్, మధుకర్ బేస్‌క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డు కార్మికుడికి సన్మానం

తాండూర్: బెల్లంపల్లి ఏరియా బీపీఏ ఓసీ-2 ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన కార్మికుడికి ఆదివారం సన్మానం జరిగింది.గని ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఓసీపీ మేనేజర్ ఉద్యోగ విరమణ చేసిన ఎలక్ట్రిషన్ కార్మికుడు పి.జ్ఞాన దేవస్వామి దంపతులకు పూలమాల వేసి శాలువ కప్పి సత్కరించారు. డెప్యూటీ మేనేజర్ కె.శ్రీనివాస్, సంక్షేమాధికారి ఎస్.శ్రీకాంత్, రక్షణాధికారి జనార్దన్, కార్మికులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

మీర్జా అహ్మద్‌బేగ్, ఎక్సైజ్ సీఐ

అంశం : నాటుసారా నిర్మూలన

గుడుంబా నియంత్రణ



నెన్నెల: మీ చెన్నూర్ ఎక్సైజ్ పరిధిలోకి ఏయే మండలాలు వస్తాయి?
సీఐ: నెన్నెల, చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాలు మా పరిధిలోకి వస్తాయి.
సాక్షి: సారా నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
సీఐ: సారా నియంత్రణకు గ్రామాల్లో దాడులు నిర్వహిస్తూ కేసులు నమోదు చేసి వారిని బైండోవర్ చేస్తున్నాం. పునావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటున్నాం.
సాక్షి: ఏమైన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారా?
సీఐ: ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం.
సాక్షి: ఇప్పటి వరకు ఎన్ని కేసులు నమోదయ్యాయి?
సీఐ: సారాకు సంబంధించిన చెన్నూర్ ఎక్సైజ్ స్టేషర్ పరిధిలో ఇప్పటి వరకు సుమారు 175కు పైగా కేసులు నమోదయ్యాయి. గుడుంబా నివారణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నాం. కేసులు నమోదు చేస్తున్నాం.

2018 Happy New Year

కొత్త బంగారు లోకం..

ఎదురుచూస్తోంది..

2018 Happy New Year

ప్రణాళికతో ముందుకెళ్దాం..



ఏ పని చేయాలన్నా ముందుగా సంకల్పం ఉండాలి. నూతన సంవత్సరంలో నూతన పనులకు శ్రీకారం చుట్టాలన్నా, మనకు నచ్చని పనులను వదిలేయాలన్నా మన మనస్సును నిగ్రహించుకుంటేనే సాధ్యమవుతుంది. కొత్త సంవత్సరంలో ముందుగా వచ్చే మూడు నెలలు పరీక్షల కాలం. విద్యార్థులు గుర్తించాలి. విద్యార్థి దశ నుంచే సమయం విలువ తెలుసుకోవాలి. చదువు, ఆహారపు అలవాట్లలో పక్కా ప్రణాళిక ఉంటే ఏ పనైనా చిన్నదవుతుంది. ఇప్పటి నుంచే కళ్ల ముందు ఉన్న కాలాన్ని సద్వినియోగం చేసుకుంటే ప్రశాంతంగా పరీక్షలు రాయవచ్చు. వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల్లో పది, ఇంటర్, డిగ్రీ, పీజీ, పరీక్షలతో పాటు, ఎంసెట్, ఐసెట్, వంటి పోటీ పరీక్షలు సైతం నిర్వహిస్తారు. విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికను రూపొందించుకోవాలి.

'సెల్'కు సమయాన్ని తగ్గించాల్సిందే..




సెల్‌ఫోన్ మన జీవితంలో తప్పనిసరి. కానీ అదే మనకున్న సమయాన్ని వృథా చేస్తుందన్న విషయాన్ని గుర్తించాలి. ప్రతి ఒక్కరి చేతిలోనూ స్మార్ట్ ఫోన్లు ఉండడంతో, ఫేస్‌బుక్, వాట్సప్, గేమ్స్, ఇతర యాప్స్‌తో పాటు స్నేహితులతో ఫోను మాట్లాడేందుకే ఉన్న సమయాన్ని కేటాయిస్తున్నారు ఎక్కువ మంది. ఈ పరిస్థితుల్లో సెల్‌ఫోన్ ముఖ్యమే అయినా, అది వాడేందుకు ఒక సమయాన్ని కేటాయించుకోవాలని గుర్తించాలి. ఫోను కోసం కొంత సమయాన్ని కేటాయించి, మన భవిష్యత్ ఉన్నత స్థానానికి వెళ్లేందుకు మిగిలిన సమయాన్ని కేటాయించుకోవాలని నిర్ణయించుకుందాం.

డబ్బు విలువ తెలుసుకోవాలి..



డబ్బు మన దగ్గరున్నప్పుడు దాని విలువ తెలియదు. డబ్బు చేతుల్లో లేనప్పుడు దాని అవసరం పడినప్పుడు విలువ ప్రతి ఒక్కరికీ డబ్బు విలువ తెలుస్తుంది. ఇదే విషయాన్ని తల్లిదండ్రులు చిన్నారులకు అలవాటు చేయాలి. ఆ డబ్బును మన అవసరాలకు మాత్రమే ఖర్చు చేసేలా వారిని సిద్ధం చేయాలి. అవసరం లేకున్నా, డబ్బును వృథా చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించి, ఒక్కసారి డబ్బును కాపాడుకోక పోతే తర్వాత మనం ఎన్నో ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందనేది పిల్లలకు తెలియజేయాలి. డబ్బు పొదుపు చేసేందుకు నిర్ణయం తీసుకోవాలి. .

లక్ష్యంతో ముందుకెళ్లాలి...



ప్రతీ ఒక్కరికీ ఏదో ఒక లక్ష్యం ఉంటుంది. లేదంటే వారి జీవితం అంధకారమవుతుంది. విద్యార్థి దశలో ఉన్నవారు, భవిష్యత్‌లో వారు ఏం సాధించాలనుకుంటున్నారనే విషయమై ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్తే వారు ఏం చదవాలనే దానిపై అవగాహన ఉంటుంది. అందుకు తగిన కోర్సుల్లో ముందుకెళ్లి వారు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు. ఇక నిరుద్యోగులు అన్ని పోటీ పరీక్షలు రాస్తారు. కానీ ఏ ఉద్యోగం రాదు. ఎందుకంటే పోటీ పరీక్షలు రాయాలన్న కోరిక తప్ప, తప్పనిసరిగా ఉద్యోగం సాధించాలన్న కసి వారిలో ఉండదు కాబట్టి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం 2018లో వరుసగా ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తుంది. ఇప్పటికే ఉపాధ్యాయ అర్హత పరీక్షల నోటిఫికేషన్ విడుదలైంది. అందుకు అవసరమైన కోచింగ్ తీసుకోవడం, సమయాన్ని కేటాయించుకోవడం వంటివి చేయాల్సి ఉంటుంది. అందుకే ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని ముందుకెళ్తే విజయం మీదే. రేపు మాపు అంటూ వాయిదా వేయకుండా ఇప్పటి నుంచే పూర్తి సాధన ప్రారంభించాలి. పట్టుదలతో చదివి పరీక్షలకు సిద్ధం కావడానికి శిక్షణ పొందాలి. ఈ సంవత్సరం నిరుద్యోగి అనే ముద్రను విడనాడేందుకు కృషి చేస్తే, ఫలితం ఉంటుంది.

సమయం తిరిగి రాదు..



గడిచిన రోజు రద్దు చేసిన చెక్కు లాంటిది. రేపు అనేది ప్రామిసరీ నోటు వంటిది. ఈ రోజు అనేది నగదు వంటిది. చేతిలోని డబ్బును ఎలా సద్వినియోగం చేస్తామో అలాగే సమయాన్ని వినియోగించుకోవాలి. ప్రధానంగా చదువు, నిద్రకు సమయాన్ని కేటాయించుకోవాలి. సమయానికి విలువ ఇవ్వాలి. కళాశాలలకు వెళ్లే విద్యార్థులు పాఠ్యాంశాలంటే బోర్ అంటూ తరగతి గదుల నుంచి బయటకు వచ్చేస్తుంటారు. బేకరి, ఇంటర్‌నెట్ కేంద్రాల్లో సమయాన్ని గడపడం వంటివి చేస్తుంటారు. కబుర్లకు గుడ్‌బై చెప్తేనే, మన సమయాన్ని కాపాడుకోగలుగుతాం.

- నూతన సంవత్సరంలో మార్పు అనివార్యం
- దురలవాట్లకు స్వస్తి పలికితే మేలు
- నూతనోత్సాహంతో ముందుకెళ్తే విజయం
- విజయానికి చేరువ చేసే ప్రణాళిక

మంచిర్యాలటౌన్: కొత్త సంవత్సరం వచ్చేసింది. కొంగొత్త ఆశలకు ప్రాణం పోసింది. జీవిత ప్రయాణంలో స్మృతులను మూటగట్టుకుని బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తూ.. ఓ మైలు రాయి వెనుకబడిపోయింది. అంతకుమించిన నూతనోత్తేజంతో నూతన సంవత్సరం మన ముందు అడుగిడింది. కోటి ఆశల కొత్త కాంతులు విరిసే వేళ.. మీ జీవితాలను మార్చే సోపానాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం

సానుకూల ధృక్పథం



చిన్నపాటి సమస్యలకే కుంగిపోవడం మంచి లక్షణం కాదు. సమస్య వచ్చినప్పుడు సానుకూల ధృక్పథంతో ఆలోచించాలి. ప్రతీ సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందన్న సంగతి మర్చిపోకూడదు. కష్టాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా మార్గాలు అన్వేషించాలి. ఆత్మీయులతో చర్చిస్తే పరిష్కారం సులభంగా గడపవచ్చు.

కాలంతోపాటు పరిగెత్తాలి..



ప్రపంచం వేగంగా మారిపోతోంది. ఆ వేగాన్ని అందుకునేందుకు మనం కూడా ఎప్పటికప్పుడు మన ఆలోచనా విధానాన్ని అప్‌డేట్ చేసుకోవాలి. నేర్చుకునే ధోరణి పెరగాలి. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ మన చుట్టూ ఉన్నవాటిపై అవగాహన పెంచుకోవాలి. సమయం లేదని, వీలుకాలేదనే సాకులను కట్టిపెట్టాలి. విషయాలు తెలుసుకోవడంలో నిరంతరం విద్యార్థిగా ఉంటేనే సక్సెస్ మీ స్వంతమవుతుంది.

ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి..



'ఆరోగ్యాన్ని మించిన ఆస్తి మరోటి లేదు. ఇప్పుడు ఆరోగ్యంగానే ఉన్నాంగా, నాకేం రోగాలు లేవు కదా... నేనెందుకు వ్యాయామం చేయాలి. నేనెందుకు ఆహార నియమాలు పాటించాలి. మనిషి అన్నవాడు అన్నింటిని తిని, ఎంజాయ్ చేయాలి.. ఇప్పుడు ఎంజాయ్ కాకపోతే మరెప్పుడు చేస్తాం' అని పలువురు అనే మాటలు వింటుంటాం. ఆరోగ్యం విషయంలో చాలా మంది నిర్లక్ష్యం చేస్తుంటారు. ఆ తర్వాత ఏదైనా ఆరోగ్య సమస్య రాగానే బెంబేలెత్తిపోతుంటారు. దీన్ని తప్పించుకునేందుకు రోజుకు ఒక అరగంటైనా వ్యాయామం చేయాలనే నిబంధన పెట్టుకోవాలి. మరి ఆలస్యమెందుకు కొత్త ఏడాదిలో దీనిని ఒక అలవాటుగా మార్చుకుందాం.

సాధ్యం కానిదేదీ లేదు...



ఏదైనా ఒక నిర్ణయం తీసుకునే ముందు దాని సాధ్యాసాధ్యాలను ఆలోచించాలి. మనకు ఇది సాధ్యం కాదు అనే ధోరణి విడనాడి, కొంచెం కష్టమైనా సరే నేను సాధించగలుగుతానని ట్రై చేయాలి. కష్టతరమైనా క్రమం తప్పకుండా చేస్తే అది అలవాటుగా మారుతుందనేది వ్యక్తిత్వ వికాస నిపుణుల అభిప్రాయం. ఇక ఈ సంవత్సరంలో తప్పకుండా నేను ఈ నియమాలను పాటిస్తాను, ఈ విజయాలను సొంతం చేసుకుంటాను. ఇది నాకు సాధ్యమవుతుందనే పాజిటివ్ ఆలోచనను మన మనస్సులోకి నూతన సంవత్సరంతో పాటు ఆహ్వానించుకుందాం.

డైరీ రాసేద్దాం..



డైరీ రాయాలని చాలా మంది కొత్త సంవత్సరంలో కొనుగోలు చేస్తారు. నెల రోజుల పాటు బాగానే రాస్తారు. రెండో నెల నుంచి ఏడాది ముగింపు వరకు డైరీలోని పేజీలు ఖాళీగానే ఉంటాయి. డైరీ రాయడం మంచి అలవాటు. ఏరోజు విషయాలను ఆరోజు డైరీలో రాసుకోవడం వల్ల, మన జ్ఞాపకాలను అక్షర రూపంలో నిక్షిప్తం చేసుకోవచ్చు. మనం చేసే తప్పులు, మనం సాధించే విజయాలు ఇలా అన్ని కూడా మన డైరీ మనకు ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటుంది. చేసిన తప్పులను మళ్లీ చేయకుండా ఉండేందుకు డైరీ మనకు మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని గుర్తించాలి.

ఒత్తిడే మన శత్రువు..



మారుతున్న కాలంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో ఒత్తిడి ఒక భాగమైంది. దీనికి తలొగ్గామో ఇక అంతే. ఒత్తిడిని మన శత్రువుగానే పరిగణించాలి. ఎప్పటికప్పుడు ఒత్తిడిని ఎదుర్కొనే వ్యూహాలు రచించాలి. దానిపై మనం పైచేయి సాధిస్తే విజయం సొంతమవుతుంది. ఇది చెప్పినంత సులభం కాకపోయినా సంకల్ప బలముంటే పెద్ద కష్టమేమీ కాదు. మంచివారితో స్నేహం చేయడం, నలుగురితో కలిసి పోవడం, పుస్తక పఠనం, యోగా, ధ్యానం.. ఇలాంటి వాటితో ఒత్తిడిని తరిమికొట్టాలి.

దురలవాట్లకు స్వస్తి..



ప్రతీ మనిషికి చెడు అలవాట్లు ఏంటో తెలుసు కానీ అలాంటి దురలవాట్లకు బానిసలుగా మారుతుంటారు. మనిషిని చెడు ఆకర్షించినంత వేగంగా మంచి ఆకర్షించదు కాబట్టి. దురలవాట్లకు దూరంగా ఉండాలని ఎన్నోసార్లు అనుకున్నా, అది కార్యరూపం దాల్చడంలో ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంటారు. ఒక్కసారే కదా.. అని పొరపాటున కూడా వాటి జోలికి వెళ్లకూడదు. ఒకవేళ వాటికి దగ్గరైతే వాటి నుంచి బయట పడడం అంత తేలిక కాదు. కాబట్టి కొత్త ఏడాదిలో వాటి జోలికి వెళ్లనని ఒట్టు పెట్టుకోవాలి. మనసును అదుపులో ఉంచుకుంటే అదేమీ అసాధ్యం కాదు. ఇవన్నీ పాటిస్తే విజయం మీ సొంతమవుతుంది. ఆల్‌ది బెస్ట్.

కష్టపడి పనిచేద్దాం...



ఈజీ మనీ కోసం చాలా మంది పాకులాడుతున్నారు. పేకాట, మట్కా, జూదం వంటి వాటి ద్వారా త్వరగా డబ్బు సాధించాలనే ఉద్దేశ్యంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈజీ మనీ ఎప్పుడూ ఈజీగా రాదనే విషయాన్ని గ్రహించాలి. కష్టపడి సంపాదించడంలోనే తృప్తి, ఆనందం ఉంటుందనే విషయం మరవద్దు. వ్యసనాల్ని వదిలిపెట్టేందుకు నిర్ణయించుకుని, కొత్త ఏడాదిలో తీర్మానం చేసుకోవాలి. వీటి దుష్పరిణామాలు మనతో పాటు, మన కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తాయని గుర్తించాలి. ఈ బలహీనతను అధిగమించేందుకు ఇతర ఆసక్తికర అంశాలపైనే దృష్టిని నిలపాలి. చెడు అలవాట్లున్న వారికి దూరంగా ఉంటే సగం విజయం చేరుకున్నట్లే. కుటుంబంతో కలిసి టీవీ చూడడం, బయటకు వెళ్లడం, సినిమాలు, మిత్రులు, బంధువుల ఇళ్లకు వెళ్లడం చేయడం వల్ల ఈ వ్యసనాల నుంచి దూరమయ్యేందుకు అవకాశం ఉంటుందని గుర్తించాలి.